వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 4, మార్చి, 2023 16 పేజీలు

# కళ్యాణం.. కమనీయం..



2లో..



## విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు..

# చర్యలు



### మెడికల్ కళాశాలల్లో కౌన్సిలింగ్ కేంద్రాలు

**ఆదేశాలు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ**

**యోగా తప్పనిసరి అంటున్న కేంద్ర ప్రభుత్వం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

తల్లిదండ్రులు తమ పిల్లలపై కొండంత ఆశలు పెట్టుకోవడం సహజం. నవ మాసాలు మోసి జన్మనిచ్చి నిరంతరం శ్రమించి జీవితంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని తల్లి దండ్రులు పిల్లలను చదివిస్తారు. తమ పిల్లలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించాలని, సమాజంలో మంచి స్థాయిలో పిల్లలు ఉండాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే పిల్లలు అడిగిందే తడవుగా కావాల్సినవన్నీ సమకూర్చుతూ పిల్లలు ఎక్కడా ఇబ్బందులు పడవద్దని తల్లిదండ్రులు భావిస్తారు. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. ఈ నేపథ్యంలో అనుకోని సంఘటనలకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతం. ఆవేశం కట్టలు తెంచుకుంటుంది. కడుపుకోత, కన్నీరు దు:ఖాన్ని మిగిలిస్తుంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా

2 లో..



# అన్నదాతల పరేషాన్

### ప్రకటించని పవర్ షెడ్యూల్

**తరుచూ ట్రిప్ అవుతున్న విద్యుత్ సరఫరా**

**చేతులెత్తేస్తున్న విద్యుత్ ఉన్నతాధికారులు**

**బీటలు పడుతున్న పొలాలు**

జనగామ ప్రభాతవార్త: వేళాపాళ లేని విద్యుత్ కోతలతో పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నాయి. పవర్ షెడ్యూల్ ప్రకటించకుండా ఏకంగా విద్యుత్ పంప్ సెట్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించేందుకు సన్నద్ధం కావడంతో రైతుల నుంచి తీవ్ర ప్రతి ఘటలు ఎదురవుతున్నాయి. ఇటువంటి తరుణంలో మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందనంగా ఆటోమేటిక్ స్టార్ట్‌లను తొలగించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల వేళాపాళ లేని విద్యుత్ కోతలతో చిరు పొట్ట దశకు వచ్చిన పచ్చని పంటపొలాలు పగుళ్లు పడుతున్నాయి. ఇటువంటి తరుణంలో కంటిమీద కునుకు పాటు లేకుండా బక్కచిక్కిన బక్కరైతులు వ్యవసాయ బోరుబావుల వద్ద జాగారాలు ఉంటూ పంటలను కాపాడుకుంటున్నారు.

2లో...



### కంటి సమస్యల పరిష్కారానికి

# కంటి వెలుగు శిబిరాలు

భూపాలపల్లి, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రజల కంటి చూపు సమస్యలు పరిష్కరించుటకు కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని జంగేడు రోడ్డులోని పాత గ్రామ పంచాయతి భవనం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు శిబిరంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.



16లో..

### కాళోజీ కళాక్షేత్ర పనులను

# యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి - హన్మకొండ:

కాళోజీ కళాక్షేత్రం నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యతో కలిసి హయగ్రీవాచారి గ్రౌండ్‌లో కాళోజీ కళాక్షేత్రం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.55 కోట్లతో నిర్మిస్తున్న కళాక్షేత్రాన్ని పూర్తి చేయాలన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



కలెక్టర్ సిక్తా పట్నాయక్

16లో..

# కళ్యాణం.. కమనీయం..

**చిల్పూర్ గుట్టలో వైభవంగా బుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం**

**ఉప్పొంగిన భక్తజన ప్రవాహం**

**వేదమంత్రాలతో పులకించిన చిల్పూర్ క్షేత్రం**

**స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి దయాకర్‌రావు**





**చిల్పూర్, మార్చి3 ప్రభాతవార్త :** చిల్పూర్ గుట్టలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిలు హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను స్వామివారికి సమర్పించారు. కాగా, ఆలయ పూజారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి తిరూమట్టం చుట్టారు. వేదపండితులు ఘనంగా నిర్వహించిన లోకనాయకుడు వేంకటేశ్వరుడి కళ్యాణం ఆద్యంతం ఆధ్యాత్మిక ప్రభంజనంలో ముంచెత్తాయి. చిల్పూర్ గుట్ట బుగులు క్షేత్రం గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తజనులు గోవిందా అంటూ చేసిన నామస్మరణ నామామృతాన్ని మార్మోగించడంతో చిల్పూర్ గుట్ట పరిసరాలన్నీ కూడా గోవిందా నామస్మరణతో దద్దరిల్లాయి. అనంతరం దేవస్థాన చైర్మనన శ్రీధర్‌రావు సమక్షంలో ఆలయ అర్చక్షులు, వేదపండితుల పండిత బృందం 86మంది పుణ్యదంపతుల సమక్షంలో సుమారు మూడుగంటలపాటు శాస్త్రోక్తంగా కళ్యాణంను నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులంతా తనువంత కన్నులు చేసుకుని రెప్పవాల్చకుండా వీక్షించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణ వేడుకను భక్తులందరు తిలకించి పులకించి పునీతులయ్యారు. బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద రూ.50లక్షల సీజీఎఫ్ నిధులతో ఇప్పటికే పనులు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఇందులో 23.46లక్షలు గెస్ట్‌హౌస్ నిర్మాణానికి, రూ.12.15లక్షలు పైకి వెళ్లేందుకు గాను మెట్లనిర్మాణం ఏర్పాటుకు, రూ.2.94లక్షలు టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. కాలక్షేప మందిరంకు రూ.27లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి రూ.10కోట్లతో ప్రపోజల్స్ తయారుచేసి సీఎం ద్వారా మంజూరుకోసం కలిసి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాగా, పొట్లపల్లి శ్రీధర్‌రావుకూడా ఆలయ కమిటీ చైర్మన్‌గా దేవాలయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా దానికి సంబంధించిన రూపురేఖలు సమూలంగా మార్చుతారనే ఉద్దేశంతోనే శ్రీధర్‌రావును ధర్మకర్తల చైర్మన్‌గా చేయడం జరిగిందన్నారు. బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని రెండవ తిరుపతిగా భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండా హయాంలోనే కోట అభివృద్ధి చెందింది

**కోట ప్రజలకు కరువైన కనీస సౌకర్యాలు**

**నాలుగు సంవత్సరాలలో కోటకు ఒరగిందేమి లేదు**

**కోట స్థలాలు కబ్జాకు గురై కుంచించుకు పోయింది**

**అమావాస్య పౌర్ణమిలా తూర్పు ఎమ్మెల్యే పర్యటన**

**కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 03:**

నాలుగు సంవత్సరాలు గడిచినా ఖిలావరంగల్ కోటలో ఎలాంటి మార్పు కాని అభివృద్ధి కాని జరగలేదని కోట చుట్టు ఉన్న స్థలాలు కబ్జాకు గురై కుంచించుకు పోయిందని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా వరంగల్ తూర్పు కోటలోని 38వ డివిజన్ ఖిలా వరంగల్ కోట, ఖుష్‌మహల్. శంభుని గుడి నుంచి స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను వివిరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ సంధర్బంగా మీడియా మిత్రులతో కలిసి మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యే అభివృద్ధి గాలికి వదిలేసి బర్త్‌డే పార్టీలు అంటూ సెక్రెటేరియట్ చుట్టూ ప్రశిక్షణలకే ఆయనకు సమయం సరిపోతుందని ఇక ప్రజల సమస్యలు ఎక్కడ పట్టించు కుంటారని ఎద్దేవ చేశారు. కబ్జాదారులకు కొమ్ముకాస్తూ కోట స్థలాలను ఆక్రమిస్తూ పర్యాటక కేద్రంగా మారాల్సిన ఖిలావరంగల్ కోట ఆక్రమనలకు గురి అవుతుందని ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతున్న ఎండోమెంటల్, పర్యాటక శాఖ చోధ్యం చూస్తుందని అన్నారు. కబ్జాల పేరుతో ఆస్తులు పెంచుకుంటూ అక్రమ కేసులు పెట్టుకుంటూ అధికార దుర్వినియోగం చేస్తున్నాడని ఇలాంటి ఎమ్మెల్యే ఉన్నా ఒక్కటే లేకున్నా ఒక్కటేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అయినా రాష్ట్ర ప్రభుత్వం అయినా ఇష్టాజ్యంగా ప్రజలపై అధిక భారం మోపడంలో ఇద్దరి వైకరి ఒక్కటేనని, బిజెపి ప్రభుత్వం అంబానికి అధాని గ్రూపులకు వందల కోట్ల అక్రమ ఆస్తులు కట్టబెడుతుంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ కెసిఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుందని అన్నారు. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పాలనలోనే సామాన్య ప్రజలతో పాటు సబ్బండ వర్గాల ప్రజలు సు:ఖ శాంతులతో విరాజిల్లారని ఎప్పటికైనా కాంగ్రెస్సే పేదల పార్టీ అని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ఉన్న ఇండ్లను కూల్చి రోడ్డున పడేశారని, కూల్చిన నాలుగు ఇండ్లకు ఒక్క ఇల్లు చొప్పున ఇల్లుకూడా నిర్మించక పోయేసరికి ఇండ్లు కోల్పోయిన వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని అన్నారు. కొత్త ఇండ్లు రాక ఉన్న ఇల్లు లేక కిరాయిలు కట్టలేక పేద ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని కాంగ్రెస్ హయాంలో ఇదిరమ్మ ఇండ్లు మాత్రమే ఇప్పటికి చెక్కు చెదరలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదవాడికి ఇల్లైనా డబుల్ బెడ్రూం అయినా దక్కుతుందని సామాన్యుడు స్వేచ్ఛగా బతుగ కలుగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గ ప్రజలు కాలని వాసులు నాయకులు కార్యర్తలు కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## అన్నదాతల పరేషాన్

(మొదటి పేజీ తరువాయి..)

విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొనడంతో వ్యవసాయ రైతంగం తీవ్రయోమయానికి గురవుతున్నారు. ప్రధానంగా గుండాల మండలంలోని వంగాల, తుర్కల షాపురం, మరిపడిగ, సీతారాంపురం, బ్రహ్మణపల్లి, సుద్దాల, అనంతారం, నూనెగూడెం, బండ కొత్తపల్లి గ్రామాల రైతులు ట్రాన్స్ ఫార్మర్లపై ఓవర్ సమస్య వెంటాడుతుంది. ఫలితంగా విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతుంది. ఈ సమస్య నుండి గట్టెక్కడానికి రైతులు పంపుసెట్ల వద్దనే కంటిమీద కునుకు పాటు లేకుండా ఉంటూ నీటి సరఫరాను పంట పొలాలకు పెడుతున్నారు. ప్రభుత్వం రాత్రికి రాత్రే పంపుస్టెకునన ఆటోమేటిక్ స్టార్టలను తక్షణమే తొలగించేయాలనే ఆదేశాలు జారి కావడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు సైతం రైతుల వద్దకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్ర భయాందోళన గురవుతున్నారు.

ప్రస్తుతం వ్యవసాయ బావుల్లో భూగర్భజలాల అడుగంటిపోయి పాతాళానికి పడ్డాయి. బోరు బావులు సైతం సాగునీరు లేక అనేక గ్రామాల్లో ఒట్టిపోతున్నాయి. ఇటువంటి తరుణంలో వ్యవసాయ రైతంగానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాల్సిన అధికారులే ఆటోమేటికన స్టాటర్లఉ తొలగించేందుకు కింది స్థాయి సిబ్బందిని రైతులపై ఉసిగొలుపుతున్నారు. ప్రభుత్వం పవర్ షెడ్యూల్ ప్రకటించకుండా గ్రామాల్లోకి వచ్చి ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించేందుకు కనీసం అవగాహన కల్పించడానికి ఎలా వెళ్లాలని ఆందోళనకు గురవుతున్నారు.

## విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇంజనీరింగ్, డిగ్రీ, మెడికల్ కళాశాలల్లో జరుగుతున్న సంఘటనలు విద్యార్థుల ఆత్మహత్యల పరంపర తల్లిదండ్రులకు శోకాన్ని, కడుపుకోతను మిగులుస్తుంది. మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య అనంతరం రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతే కాకుండా అక్కడక్కడా విద్యార్థులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు అనేక కారణాలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తల్లిదండ్రులతో పాటు మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. స ంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. ముందుగా మూలాలను గుర్తించి అందుకు భాద్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చట్టాలు, నిర్ణయాలు ఉండాలని, వాటిని సమర్థవంతంగా అమలు పరచాలని అభిప్రాయపడుతున్నారు. విద్యాపరంగా కూడా ఒకవైపు ఇంజనీరింగ్, మరో వైపు మెడికల్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. పలు చోట్ల వేధింపులు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది.

అందుకే మరో అడుగు ముందుకేసి వైద్య ఆరోగ్యశాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో వెంటనే కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఒత్తిడి సమస్యతో భాదపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, విద్యార్థుల నుండి ఫిర్యాధులు వచ్చిన వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సదరు ఆదేశాల్లో పేర్కొంది.

అంతే కాకుండా వచ్చిన ఫిర్యాధులను తమకు పంపాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. సమస్యల పరిష్కారానికి ఏ చర్యలు తీసుకున్నారో తెలియజేయాలి. విద్యార్థుల జాబ్ చార్టు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పూర్తి స్థాయి సమాచారం పంపాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది.

వేధింపులకు పాల్పడుతున్న సీనియర్ల వివరాలను కూడా సేకరించి తెలియజేయాలని ప్రభుత ్వం నిర్ణయించింది. ముందు జాగ్రత్తగా 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఆపదలో ఉన్న వారు హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. మెడికల్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ మెడికల్ కమీషన్(ఎన్ఎంసి) కూడా ఆత్మహత్యలను నివారించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకు ంటుంది. ఇదిలా ఉండగా విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా తప్పనిసరి అని కేంద్ర ప్రభుత ్వం ఆదేశించింది. విద్యార్థులు రోజూ యోగా చేస్తే ఒత్తిడి నుండి బయటపడవచ్చని కేంద్ర ప్రభుత్వం సదరు ఆదేశాల్లో పేర్కొంది. ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఒత్తిడిని తట్టుకునేలా చర్యలు చేపడుతున్నారు. జాతీయ వైద్య కమీషన్ కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా విద్యార్థుల్లో నైతిక బలం, శక్తిని ఇచ్చేందుకు ప్రయత్నించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆత్మహత్యల నివారణకై ఉద్యమం జరగాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆత మ్రహత్యల ఘటనలకు మూలాలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

# భవనాలు లేక ఇబ్బందులు





**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నాం, విద్యారంగానికి గతంలో ప్రభుత్వాలు ఎప్పుడు ఖర్చు చేయనున్న నిధులు వేచిస్తున్నాం, ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం గోరుముద్ద విద్య కానుకలను పర్యవేక్షిస్తున్నామని అని ఓవైపు పాలకులు చెబుతున్నారు. మరోవైపు నేతల ఎన్నికల హామీలు తప్ప ఆ తర్వాత ఐదేళ్లు వాటిని పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఇక మండలంలో ఆమడ దూరంలో ఉన్న బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిస్థితి వర్ణణాతీతంగా తయారైంది. అక్కడి విద్యను నేర్చుకునే ప్రాథమిక హక్కును కూడా కోల్పోయే ప్రమాదానికి, కనీస సౌకర్యాలు వసతులు లేని పాఠశాలలు నెట్టి వేసేలా కనిపిస్తున్నాయి. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలానికి 15 కీలో మీటర్ల దూరంలో బంగారుపల్లి పాఠశాల పరిస్థితి ప్రస్తుతం దుర్భరంగా తయారైంది. బంగారుపల్లి, గుట్టల గంగారం పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. మండలంలో బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 29 మంది విద్యార్థులు పూరి గుడిసెలలో గోత్తికోయ విద్యార్థులు మాత్రమె విద్యను అభ్యసిస్తుంటారు. ఇప్పటివరకు కొత్త భవనం లేక విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్కూలు ప్రారంభం నుంచి ఇక్కడ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

**-నీళ్లు లేక సమస్య**

ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఫలితంగా మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దుర్వాసన వస్తుంది. చాలీచాలని బాత్రూమ్‌లు ఉండడంతో పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. మండలంలో ఇంచు మించు ఇటువంటి పరిస్థితిలే ఉన్నాయి. మూత్రశాలలు అందుబాటులోకి వచ్చేలా ఇంకా ఎన్నాళ్లు ఎదురు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బిల్డింగ్ మంజూరై ఏడాది అవుతుంది. కానీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బిల్లింగ్ ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించిన బాదం



**ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :**
ఇటీవల అనారోగ్యంతో మరణించిన నల్లెల కుమారస్వామి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల ప్రసిడెంట్ బాదం ప్రవీణ్ శుక్రవారం పరామర్శించారు. మొదట కుమారస్వామి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారస్వామి మృతి చెందడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ కోగిల మహేష్, ములుగు మండల యువజన విభాగం అధ్యక్షుడు బైకానీ సాగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ



**నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త**
మండలంలోని నారక్కపేట గ్రామంలో శుక్రవారం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం కోసం గ్రామ పెద్దలు భూమి పూజ నిర్వహించారు. గ్రామ సమీపంలోని ముదిరాజ్‌ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించగా ఇందులో స్థానిక సర్పంచ్ వక్కల మల్లక్క ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, కుల పెద్దలు, చిట్టె కృష్ణంరాజు, నటరాజు, రాంబాబు, సురేష్, మహేష్, కొమ్మాలు, నర్సయ్యలతో పాటు గ్రామస్తులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## 5న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ టెస్ట్

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి3 ప్రభాతవార్త :**
డివిజన్‌కేంద్రంలోని సాంఘీక గురుకుల పాఠశాలలో ఈనెల 5న తెలంగాణ సాంఘిక గురుకుల విద్యాలయ సంస్థల ఆధ్వర్యంలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ టెస్టు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కాలహస్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 9గంటల లోపు పరీక్ష హాలులోకి ప్రవేశం ఉంటుందన్నారు. విద్యార్థులు ప్యాడ్, పెన్నులు, మాస్క్, సానిటైజర్ తప్పనిసరిగా వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షాకేంద్రంలోనికి అనుమతించబడవని తెలిపారు. విద్యార్థులు గురుకుల వెబ్‌సైట్‌నుంచి తమ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవలని ఆయన తెలిపారు.

## పోనకల్ గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన



**దుగ్గొండి, మార్చి 3, ప్రభాతవార్త**
మండలంలోని పోనకల్‌గ్రామపంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి కల్పన శుక్రవారం పరిశీలించారు. ముందుగా స్మశానవాటిక, డంపింగ్‌యార్డు వన నర్సరీని కంపోస్టు ఎరువులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. సిబ్బంది రిజిస్టర్లను జీతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మకంటి ఊర్మిళ వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కవితలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రయోగాత్మక బోధనతో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయి

### అకాడమిక్ మానిటరింగ్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి




**ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :**
ప్రయోగాత్మక బోధనతో విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బాపూర్ పాఠశాలలో సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ హన్మకొండ అధ్యక్షుడు తుడి విద్యాసాగర్ రెడ్డి సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు ఎస్డీ. కాల అధ్యక్షతన సైన్ బోధనాభ్యసన పరికరాల కిట్ వితరణ జరిగింది. ఈ సందర్భంగా వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావుతో పాటు ములుగు, నర్సాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సైన్స్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, స్వచ్ఛంద సంస్థ సలహాదారు పాశం సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## నాగులమ్మ జాతరకు ఐటీడీఏ పీఓను ఆహ్వానించిన ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు, తెలంగాణ ఆదివాసుల సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామూర్తిని శుక్రవారం శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ట్రస్ట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పీఓను శాలువాతో సన్మానం చేసి అనంతరం మంగపేట మండలం రాజుపేటలో మార్చి 7 నుంచి 11 వరకు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ నాగులమ్మ మహా జాతరకు ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల ప్రభాకర్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, జానపట్ల జయరాజు, మునిగేల మహేష్, కనుకుంట్ల నాగరాజు, బోడ ప్రవీణ్, గట్టిపల్లి అర్జున్, కొమరం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**నెక్కొండ, మార్చి 3, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సీఐ హతిరాం అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా సీఐ చేతుల మీదుగా గుండ్రపల్లి గ్రామ నివాసి గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య ఆధ్వర్యంలో జామ పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణ సమతౌల్యతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# సామాన్యుడిపై ధరల భారం మోపుతున్న మోడీ సర్కార్

**-గ్యాస్ ధర పెంపు బిజెపికి సమంజసమేనా...!**

**-పేదోడి నడ్డి విరిచేలా తొమ్మిదేండ్లలో ధరల పెంపు**

**-ఆడబిడ్డల కష్టాలు పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం**

**-బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్**

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త

పేద సామాన్య కుటుంబాలపై ధరల భారం మోపేలా గ్యాస్ సిలిండర్ ధరను పెంచడం బిజెపి సర్కార్‌కు సమంజసమేనా అని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఈమేరకు గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని




చేపట్టారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజావ్యతిరేఖ విధానాలపై మండిపడ్డారు. ఒకవైపు పెట్రోల్, డిజీల్ ధరలు పెంచుతూనే మరోవైపు గ్యాస్ సిలిండరన ధరను పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజేపి సర్కార్ ప్రజావ్యతిరేఖ విధానాలకు పాల్పడుతూ పేదలపై అధిక ధరల భారం మోపుతున్నారన్నారు. ఓవైపు రైతులను మరో వైపు అన్నం పెట్టే ఆడబిడ్డలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. మహిళలకు కట్టెల పోయ్యి కష్టాలు లేకుండా గ్యాస్ సిలిండర్‌లు అందించామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ సర్కార్‌గడిచిన తొమ్మిదేండ్లలో అనేక మార్లు గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి నడ్డి విరిచిందన్నారు. సామాన్యులు గ్యాస్ సిలిండర్ వాడే పరిస్థితులు లేవని, ఢీల్లిలో కూర్చుండి ఎంతో అభివృద్ధి, సంక్షేమం గురించి చెబుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో అలాంటి గొప్పులు లేవని ఆయన తెలిపారు. పేదవర్గాలపై భారం మోపేలా మోడీ సర్కార్ తీసుకునే నిర్ణయాలపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. అనంతరం జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..గ్యాస్ సిలిండర్ ధర రూ.400ల నుండి రూ.1200లకు పెంచిన ఘనత బిజేపి సర్కార్‌కే దక్కిందన్నారు. కట్టెల పొయ్యిల నుండి గ్యాస్ సిలిండర్ వాడే రోజుల నుంచి మళ్లీ కట్టెల పొయ్యిలు వాడే రోజులు బిజేపి ప్రభుత్వం చొరవతో కనిపిస్తున్నాయన్నారు. మోడీ సర్కార్ చలువతోనే పేదోడికి ధరల భారం తప్పడం లేదన్నారు. సామాన్యుడి నడ్డి విరిచేలా పెంచిన ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని, ఆదిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి మహిళలకు, సామాన్యులకు మేలు చేయాలని హితవు పలికారు. ఈనిరసన కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, నాయకులు చల్ల నారాయణ రెడ్డి, జక్కు రాకేష్, భూపెల్లి రాజు, నాయిని శ్రీనివాస్, జోడు శ్రీనివాస్, కుడుదుల రాజబాపు, దబ్బెట రాజేష్, డోలి అర్జయ్య, చీమల వంశీ, రత్న రమేష్, శ్రీలక్ష్మి చౌదరి, బన్సోడ రాణిబాయి, కేదారి గీత తదితరులు పాల్గొన్నారు.

## చిగురుపల్లిలో తాగునీటి ఎద్దడి

మల్హర్‌రావు, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని చిగురుపల్లి గిరిజనులు వేసవికాలం ఆరంభంలోనే త్రాగునీటికి ప్రజలు కష్టాలు పడుతున్నారు. శుక్రవారం చిగురుపల్లిలో ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..చిగురుపల్లిలో ఉన్న గిరిజనులు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్న తమ గోడు ఎవరికి వినిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయాలు వెచ్చించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని ప్రభుత్వం వేలాది రూపాయలతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మి మిషన్ భగీరథ నీరు సైతం దిక్కు లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో వేసిన బోరు బావి ఎత్తిపోగ మరో బోరుబావి వేసిన ఎర్రని నీరు కలుషితమై త్రాగేందుకు పనికి రాకుండా పోయిందన్నారు. గుక్కెడు నీటి కోసం నానా తంటాలు పడుతున్న అధికారులు, పాలకులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని చిగురుపల్లి వసాఉలు వేడుకుంటున్నారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలపై బిఆర్ఎస్ నిరసన

మల్హర్‌రావు, మార్చి 3, ప్రభాతవార్త



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పిలుపు మేరకు మండలంలోని బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కొయ్యూరు ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన, ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు ఎడాపెడా పెంచుతూ పేదప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో వంటగద్యాస్ రూ.410ఉండగా ప్రస్తుతం రూ.1155కు చేరడంతో సామాన్యులు పొయ్యి వెలిగించని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా కేంద్రం పెంచి వంటగ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, పంతకాని సంపత్, కొడారి బాపు, ముత్తయ్య, బాపురెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ శిక్షణ

మల్హర్‌రావు, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు రెండవరోజు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా గ్రామ మ్యాప్‌వేసి గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, స్థితిగతుల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఒకే గుంత ఉన్న మరుగుదొడ్డికి రెండు గుంతల విధానం గురించి, కమ్యూనిటీ సొక్ పిట్ గురించి ప్రత్యక్షంగా టెక్నికల్ అంశాలను పాటిస్తూ వివరించారు. గ్రామంలో ఉన్న అన్ని గృహాలను సందర్శించి వారి యొక్క శానిటేషన్ స్థితిగతులను గురించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా స్వచ్ఛ భారతన మిషన్ కో-ఆర్డినేటర్ వెంకటేష్, భాస్కర్, జిల్లా ఇంజనీరింగ్ టీం, టెక్నికల్ టీం, నాగేందర్, నితిన్, ఎంపిడిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, కారోబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మహాముత్తారం, మార్చి 3, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలోని శ్రీ సాయి శాతవాహన పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాంచందర్ రెడ్డి మాట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి ఉజ్వల భవిష్యత్‌కు పాటుపడి తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలన్నారు. అదేవిధంగా భవిష్యత్‌లో పాఠశాలలో విద్యార్థుల విద్యకు అనుగుణంగా అన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులను పలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేపట్టడం అభినందనీయం

**-కాటారం సర్పంచ్ తోట రాధమ్మ**

**-పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలతో విద్యార్థుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం**

**-కళశాల విద్యార్థులకు కొనసాగుతున్న మధ్యాహ్న భోజనం**

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త

ప్రభుత్వ కళశాలల్లో విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో అనందం వెల్లివిరుస్తుందని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ రాధమ్మ నేరుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి విద్యార్థులతో కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల పుట్ట లింగమ్మ ట్రస్ట్ నిర్వాహకులకు, బిఆర్ఎస్ నియోజకవర్గ మంథని ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీఛైర్మన్ పుట్ట మధు దంపతులకు రాధమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల ప్రాంతంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆకలిని గుర్తించి సాహోసోపేతంగా గత ఇరవై రోజుల నుండి నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు పెట్టడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కళశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## యామన్‌పల్లి కూడలిలో వాహనాల తనిఖీ

మహాముత్తారం, మార్చి 3, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి కూడలిలో శుక్రవారం రాత్రి మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా రహదారి గుండా వచ్చిపోయే వాహనాలను నిలువరించి వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులను ప్రశ్నించి వారి వద్ద నుండి పూర్తి వివరాలు సేకరించి వదిలేశారు. ఈసందర్భంగా ఎస్ఐ దాసరి సుధాకర్ మాట్లాడుతూ..వాహనాలల్లో పరిమితికి మించిన మందిని ఎక్కించుకోవద్దని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడుపాలన్నారు, మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ జీవితాలతో పాటు ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఎస్ఐ వాహన డ్రైవర్‌లకు సూచించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈతనిఖీల్లో వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని వినతి

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త

కాటారం మండలంలో చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పనులకు, సామాన్యుల గృహ నిర్మాణాలకు ఇసుకకు అనుమతులు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్‌కు కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. పనులు చేపట్టేందుకు గోదావరి, స్థానిక వాగులలోని ఇసుకకు తహశీల్దార్ అనుమతులు ఇవ్వకుండా ఆర్‌డిఓ నుండి అనుమతులు అడుగుతున్నారని దీంతో అందరికీ తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని, అలాగే అభివృద్ధి పనుల విషయంలో పనులు జాప్యం జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ దృష్టికి వినతి ద్వారా సూచించారు. వినతిని అందించిన వారిలో వారితో పాటు నస్తూర్‌పల్లి ఉపసర్పంచ్ ఐత వినయ్, మాచర్ల రాజు, సింగిరెడ్డి మధూకర్, బోడ శ్రీనివాస్, కారెంగల సమ్మయ్య గౌడ్, చీమల సందీప్ తదితరులు ఉన్నారు.



# మోదీ హఠావో, దేశ్‌కి బచావో: చీఫ్‌విప్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహిళలతో కలిసి రెండు రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొననున్న దాస్యం వినయ్‌భాస్కర్ వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసనకు వచ్చిన మహిళలకు కట్టెలపొయ్యి మీద వండి వడ్డించిన దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భార్య పిల్లలకు కుటుంబం ఉంటే ఎవరికైనా బాధలు తెలుస్తాయి. ఒంటరి పురుషులకు ఏ బాధ తెలియదు. బాధ్యతలు ఉండవు అందుకే అడ్డగోలుగా గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతున్నారన్నారు. గతంలో కట్టెల పొయ్యి మీద వంట చేస్తుంటే పొగ కారణంగా మహిళలకు కళ్లల్లో నీళ్లు వచ్చేవి... కానీ ఇప్పుడు పెరిగిన గ్యాస్ ధరల కారణంగా వంట చేయకుముందే మహిళల కళ్లలో నీళ్లు వస్తున్నాయి. మహిళల ఏడుపు కారణమైన మోది తగిన మూల్యం చెల్లించకోక తప్పదు. మహిళల ఏడుపు ఊరికే పోదు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దేశ మహిళల ఏడుపు తగులుతుంది. మహిళల కన్నీళ్లలో బిజెపి పార్టీ కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. ఆధాని, అంబానీ మీద ఉన్న ప్రేమలో పావుల వంతైన దేశ ప్రజల మీద ఉంటే బాగుండేది. నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ఏదో రకంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పట్టి పీడుస్తుంది. పోయే కాలం వస్తే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారు. మోది ప్రాభ్యత్వానికి పోయే కాలం వచ్చింది. కాబట్టే అన్ని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సురందరరాజ్‌యాదవ్, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




## డయాబెటిస్ ఫుట్ కేర్ క్లినిక్ ప్రారంభం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



డయాబెటిస్ పేషెంట్స్‌లో పాదాల సమస్య రావడానికి చాలా ఎక్కువగా అవకాశం ఉంటుంది. రక్తంలో చెక్కర స్థాయిలో పెరగడం వల్లనా రక్త నాళాలు, కాళ్లనరాలు దెబ్బతింటాయి. వీటి వలన కాళ్లకి రక్త ప్రసవన కాళ్ల స్పర్శ తగ్గిపోతుంది. కాబట్టి పాదాలకు ఏ చిన్న గాయమైన అది తగ్గకుండా గాంగ్రీన్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పాదాలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే మీ డాక్టర్‌ని సంప్రదించాలి, డయాబెటిక్ పేషెంట్స్ అప్పుడైనా వేచి చూసే ధోరణిలో ఉండకూడదు అని ప్రముఖ మధుమేహ నిపుణులు డా.సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. హన్మకొండలో కేర్ డయాబెటిస్ సెంటర్‌లో నూతనంగా ప్రారంభోత్సవం చేసిన ఫుట్ కేర్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎథికల్ కమిటీ చైర్మన్ డా.ఎం.శేషు మాధవ్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా డా.శేషుమాధవ్ మాట్లాడుతూ డయాబెటిక్ పేషెంట్లు మీ లెవల్స్‌ను అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా ఉంటూ, మీ పాదాలలో ఏదైనా గాయం లేదా పుండ్లు ఉంటే జాగ్రత్తగా అస్సలు ఉండకూడదని వెంటనే నిపుణులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని లేకుంటే అది తీవ్ర రూపం దాల్చుతుందని అన్నారు. కేర్ డయాబెటిస్ సెంటర్‌లో దియాబెటిక్ పేషెంట్స్‌కు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆర్. విద్యాసాగర్, డా.ప్రవీణ్‌రెడ్డి, డా.భాస్కర్, డా.కొత్తగట్టు శ్రీనివాస్, డా. ఎం.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల వంటా వార్పు

- కలెక్టరేట్ ముందు 36 గంటల సమ్మె విజయవంతం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె మూడవ రోజు జయప్రదంగా కొనసాగింది. మూడవ రోజు సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం చేసి ఆటపాటలతో అంగన్వాడీ, టీచర్లు హెల్పర్లు ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాను కొనసాగించారు. కలెక్టరేట్‌లోకి పోనివ్వకుండా అంగన్వాడీ ఉద్యోగులకు పోలీసులు ఆపారు అంగన్వాడీ ఉద్యోగులను పోలీసులు ఆపారు. అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని కనీస వేతనం 26 రూపాయలు ఇవ్వాలని పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని అంగన్వాడీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కే.జమున అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, కానుకుంట్ల రమాదేవి, పి.శోభారాణి, స్వరూపక, సమ్మక్క, శోభారాణి, రమాదేవి, అరుణ, ఏ.నిర్మల, మేరుగు విమల ఉమాదేవి, ఎర్ర పద్మ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## డా.ప్రీతికి కారణమైన సైఫ్‌ని వెంటనే ఉరితీయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



డా.ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ని వెంటనే ఉరితీయాలని వైద్య విద్యార్థి డా. ప్రతి మరణం అత్యంత బాధకరం బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్తినేని దర్మారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్లురావుల కోమల కిషన్, గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తోపుచర్ల అర్చన మధుసూదన్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి విజయలక్ష్మీ, యువమోర్చ జిల్లా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, చంద్‌పాషా, జిల్లా నాయకులు కురిమిండ్ల సధి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డీఎఫ్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

పర్వతగిరి, మార్చి 3, ప్రభాతవార్త

మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థుల తమ కళాశాల అనుభవాలను తోటి విద్యార్థులతో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల టాపర్స్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జనార్ధన్, మాట్లాడుతూ చదువును కష్టపడి కాకుండా ఇష్టపడుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీని ఎదురుకోవాలని బాగా చదువుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో. ఏకాంబ్రం పాల్గొని విద్యార్థులకు పూలు సూచనలు ఇచ్చారు. రమేష్, శ్రీలత, సునీత, రమేష్, మహేందర్, బిక్షపతి, సత్యనారాయణ, శ్రీరామమూర్తి, మౌనిక, అధ్యాపకులు, విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు.




## ఇంటింటికి సంక్షేమ ఫలం సీఎం కేసీఆర్ లక్ష్యం

రాయపర్తి, మార్చి 3, ప్రభాతవార్త



ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపిపి చినుకు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాయపర్తి, ఊకల్, సన్నూరు, బురాన్‌పల్లి, మహబూబ్‌నగర్, జయరాంతండా, కాంట్రపల్లి, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. జడ్పిటీసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు ఐత రామ్‌చందర్, పాల్గొన్నారు.

## కేంద్ర వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలి

పర్వతగిరి, మార్చి 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలని వర్ధన్నపేట శాసన సభ్యులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా పెంచిన మోడి ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్ 50 రూపాయలు, కమర్షియల్ సిలిండర్ ధర 350 వరకు పెంచింది. మోడి ప్రభుత్వం రాకముందు 400 ఉన్న సిలిండర్ 1200లకు చేరింది. గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు, ముఖ్యులు, అనుబంధ కమిటీలు, బూత్ కమిటీలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పేద ప్రజలపై గ్యాస్ ధరల పెంపు



నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త
కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే పేద ప్రజలపై గ్యాస్ ధరల పెంపు జరిగిందని యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 19 కేజీల కమర్షియల్ సిలిండర్ రూపాయలు 350 లు డొమెస్టిక్ సిలెండర్ రూపాయలు 50లు పెంచటం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఒక వైపు ధరలు శరాఘాతంతో సామాన్యుడు విలవిల లాడుతూ ఉండగా మరో మారు గ్యాస్ బండ ధరలను పెంచి ప్రజల నడ్డీ విరిచే చర్య అని, దేశంలో 30 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, ఇంటికి నెలకు సిలాండర్ అనుకుంటూ రూపాయలు 1500 కోట్లు, ఏడాదికి 18 వేల కోట్ల భారం ప్రజల పైన వేటు వేస్తున్నట్లు లేనని పేద మధ్యతరగతి ప్రజల జేబులు కొట్టి ఆదాని అంబానీల ఖజానానింపడమే మోడి పని అని మండిపడ్డారు. ఒకవైపు చమురు ఉత్పత్తి ధరలు తగ్గుతున్న రోజు రోజుకీ గ్యాస్ ధరలను పెంచుతున్నారని, ఉజ్వల యోజన పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ ఇస్తున్నామని చెప్పి, నేడు గ్యాస్ ధరలను పెంచడం ద్వారా పేద మహిళలు గ్యాస్ వినియోగించకుండా మళ్లీ కట్టెల పోయిలనే వాడుతున్న పరిస్థితి ఉందని, సబ్సిడీ ద్వారా అందాల్సిన గ్యాస్ సిలెండర్లను సబ్సిడీని తీసేసి నేడు 1200 రూపాయల చొప్పున పరిస్థితి ఉందని ఇది మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ఇప్పటికైనా ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యురాలు జన్ను జమున, భవాని, ప్రియాంక, అరుణ, మణెమ్మ, పద్మ, మల్లేష్, స్వామి, వెంకటయ్య, అజయ్, అనిల్, శారధ, అప్సర, కోమల, లక్ష్మీ, మాధవి, సారమ్మ, అవర్ల, సరిత, సమ్మక్క, ఫాతిమా, షబానా, హసీనా, రవళి పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో శుక్రవారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వంట గ్యాస్ ధర తగ్గించాలని కట్టెల పొయ్యి సిలెండర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలను పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నాడన్నారు. నిరుపేదలు వంట గ్యాస్ కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు కొనలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్, సర్పంచ్ గటిక మమత, నాయకులు పేరబోయిన చేరాలు, ఐలోని, గటిక లలిత, రమ, లాసాని బాబురావు, సాంబలక్ష్మి, లావణ్య, కొమురక్క, సరోజన లక్ష్మీ, మేరుగు ఐలు కొమురు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి సిహెచ్ పూలక్క**



నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త
రోజు రోజుకు స్త్రీలపైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి సీహెచ్ పూలక్క అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రెండో సారి అధికా రులకు వచ్చిన బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై అనేక రూపాలలో దాడులు నిత్య కృత్యమవుతున్నాయని సాంస్క ృతికపరంగా మహిళలను తీవ్రంగా అణిచి వేస్తున్నారని దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయని వాటికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే తాను గుడ్డలమని నిరూపించాయని ఈ రోజు యువత మెదలలోకి విష సంస్కృతిని నింపి అశ్లీల భావజాలం తోటి స్త్రీల మీద దాడులకు పూనుకుంటున్నారని ఈ భావాజాలాన్ని మార్చకుండా అశ్లీల సంస్కృతిని సాహిత్యాన్ని మార్చకుండా మార్చకుండా స్త్రీ పైన జరుగుతున్న దాడులను ఆపలేమని వీటికి వ్యతిరేకంగా నేడు మహిళా లోకం ఉద్యమి ంచాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారు లకు వచ్చిన మోడి ప్రభుత్వం ఈ 8 సంవత్స రాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలను ఆకాశాన్ని అంటే రీతిలో పెంచకుంటూ పోతున్నాయని ఆనాడు 300 రూపాయలు ఉన్న గ్యాస్ ధరలు ఉంటే నేడు 1150 రూపాయలు పెంచిన పాపం ఈ మోడి పాలనలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇంట్లో నుండి బయటకు పోయిన స్త్రీలు తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే పరిస్థితి లేదని మహిళలు భయాలతోటి జీవితం గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్త లు, సాజిదాసిద్రూన్, కమ్మున్, అంజద్, మేరమ్మ, శిరీష, షహీన్, జైబుల్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పనులు పూర్తి చేయాలి



ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. వీరి వెంట సంబంధిత శాఖ ఎఇ చందర్, సంబంధిత పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడంతో పాటు సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమ పనులను సకాలంలో పూర్తి చేయాల ని మండల విద్యాధికారి చదువుల సత్య నారాయణ రావు పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల రేలకుంట, నందిగామ, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందిగామ, ప్రాథమిక పాఠశాల లెంకాలపల్లిలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమాలకు ఎంపికైన పాఠశాలల్లోని నాణ్యత ప్రమాణాలతో త్వరి తగతిన పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా అనుభవం, అంకితభావం, అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే పాఠశాలల్లో బోధించబడు తుందని ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు అవగాహన కల్పించి

# మహిళా అన్ని పనుల్లోనూ ముందుండాలి



నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త
సమాజంలోని మహిళలు పురు షులతో సమానంగా పోటీ పడుతూ అన్నింటిలో ముందుండాలని లెంకా లపల్లి సర్పంచ్ మేకల లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం లెంకాల పల్లి గ్రామంలోని అంగన్వాడీ పాఠశాల (రెండు) టీచర్ ఆకుల సునితతో పాటు ఆయా గాదెం రాజమ్మను మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల ద్వారా చిన్నారులకు పౌష్టికాహా రానమైన ఆహారాన్ని అందిస్తు న్నారని ఆ ఆహారాన్ని సద్వి నియోగ పర్చుకోవాలన్నారు. అనంతరం మహిళలను ఘన గా సన్మాని చారు. సంబంధిత అంగన్వాడీ టీచర్ ఆకుల సునిత, సర్పంచ్ లక్ష్మిని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలిం తలు, చిన్నారి విద్యార్థులు మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## కార్పొరేట్ వ్యవసాయంతో ప్రజలకు తీరని నష్టం




ఖానాపురం, మార్చి 3, ప్రభాతవార్త
కార్పొరేట్ వ్యవసాయంతో ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని ఆచార్య డిగ్రీ కాలేజ్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సొంబరాతి మల్లేశం, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఖానాపురం మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డివిజన్ మూడవ మహాసభ గట్టి కృష్ణ జక్కుల తిరుపతి భోగి సారంగపాణి అధ్యక్షతన జరిగింది. ఇటీవల కాలంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాను తీవ్రమైన నష్టాల్లోకి తీసుకుపోతుందని మోడి ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకువచ్చిన నూతన రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ భారత రైతాంగం వానను చలిని ఎండను తట్టుకొని ప్రముఖంగా ప్రపంచాన్ని కుదిపేసిన కాలాన్ని సైతం తట్టుకొని రైతు చట్టాలు వెనక్కి తీసుకునేంత వరకు ఢిల్లీ సరిహద్దులకు కేంద్రంగా చేసుకొని పోరాటాలు చేసిన చరిత్ర భారత రైతాంగానిదని ఆ యొక్క పోరాట స్ఫూర్తిని కొనసాగించాలపాకపనేజ కేంద్రంలో ఏ పార్టీలు అధికారంలో ఉన్న కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కుల తిరుపతి, సహాయ కార్యదర్శి భీమగాని మల్లయ్య, సభ్యులు భద్రాజి ఏరుగొండ వెంకన్న, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి దనసరి సురేష్, జిల్లా నాయకులువెంకటస్వామి, సుమన్, బిక్షపతి దేవేందర్ పాల్గొన్నారు.

## మెలుకువలను పాటించి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి



నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త
పది పరీక్ష మెలుకువలు పాటించి ఉత్తీర్ణత సాధించాలని ఎస్‌సీఈఆర్‌టీ సపోర్టింగ్ టీమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డు బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ క్రమంలో వారు గత పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ ప్రశ్నాపత్రాలు మూల్యాంకన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా ప్రణాళిక ప్రకారం బోధన నిర్వహించాలని సూచించారు. విద్యార్థులలో స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెరిగేలా మోటివేషన్ చేశారు. స్నాక్స్ అందించాలని కోరారు. పరీక్షా సమయంలో సమయపాలన పాటించి మెళకువలను విద్యార్థులకి తెలిపారు. అదే క్రమంలో విద్యార్థులు అందరు 10 జీపీఏ సాధించేలా మెలకువలని సూచిస్తూ కష్టపడితే అందరు మెరుగైన ఫలితాలు సాధించగలరని విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను తరగతుల వారిగా పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్‌టీ స్టేట్ కోఆర్డినేటర్ వి.శంకరయ్య, స్టేట్ ఎస్.ఆర్‌జిలు సిహెచ్ శ్రీనివాస్, డి.అనిల్‌కుమార్‌లతో పాటు ఎంఎవో మాలోతు సారయ్య, ఎంఐవో రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపుకొట్టి పెద్దల కడుపునింపడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యం

**బిఆర్ఎస్ వెంకటాపూర్ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి**



ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :
పేదల కడుపుకొట్టి పెద్దలకు పంచడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాస్‌లో శుక్ర వారం గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై మండల అధ్యక్షులు రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో రమణారెడి మాట్లాడుతూ సిలిండర్ ధర పెంపు రూ. 50 లు పెంచడం దారుణమని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నరేంద్రమోడీ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేయడం, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం, కార్మికుల వ్యతిరేక చట్టాలకు తెరతీయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. రూ. 400 లు ఉన్న సిలిండర్ ధర నేడు 1160 రూపాయలు దాటి 1260 రూపాయలకు చేరుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత వ్వం తాజాగా వంట గ్యాస్ ధర రూ. 50 లు, కమర్శియల్ సేల్ సిలిండర్ ధర 350 లు పెంచడం అమానుషమని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేకల మహేందర్, ఎంపీటీసీలు పోశాల అనిత వీరమల్లు గౌడ్, కుందారుపు మధూకర్, పీఏసీఎస్ చైర్మన్లు కాసర్ల కుమార్, డిసిసిబి డైరెక్టర్లు ఎర్రబెల్లి గోపాల్ రావు, మాడుగుల రమేష్, సీనియర్ జిల్లా నాయకులు మల్క రమేష్, మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి, నాయకులు చంటి భద్రయ్య, బాషబోయిన జ్ఞానేందర్, చీకుర్తి మధుయాదవ్, జనగాం రవీందర్, మొలుగూరి మహేందర్, కంది యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలకు నిరసనగా ఇఆర్ఎస్ రాస్తారోకో



గోవిందరావుపేట ప్రభాతవార్త:
పెట్రోలు, డిజీల్, గ్యాస్ దరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరపల్ల సాయికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 163వ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యలో పెరిగిన ధరలకు నిరసనగా 163వ జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రాస్తారోకోని ఉద్దేశించి సురపనేని సాయికుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తూ ధరలు పెంచుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వంటి ధరలు పెంచుతూ అనునిత్యం ప్రజలను దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం అంటూ సామాన్యుని రక్తాన్ని తాగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏదో రూపంలో ఇబ్బంది కలగజేస్తూ, అదేవిధంగా రైతులకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి రైతులు పండించిన వరి ధాన్యలో కొనుగోలు చేయలేక ఎన్నో ఇబ్బందులు పెట్టి రైతులను ఆర్థికంగా దెబ్బ తీశారు. తెలంగాణపై చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్ల బీజీపీ పాలనలో కనీసం 14 సార్లు గ్యాస్ ధరలను పెంచాడం సిగ్గుచేటు అంటూ ధ్వజమెత్తారు. గత సంవత్సరం 2022 జూలైలో గ్యాస్ ధరలు పెంచారు. మరి ఆరునెలలకి 2023 ఫిబ్రవరి నాటికి మరొకసారి గ్యాస్ ధరను పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలియదని కులం, మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయపదం గడిపేందుకు ప్రయత్నిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యుతన్నత కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారత దేశంలోనే ఏకైక నాయకుడు మన సీఎం కేసీఆర్ రైతు రాజు కావాలని కలగన్న నాయకులు రైతు బాంధవుడు. కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, పృధ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా కన్వీనర్, ఎండి బాబర్ కో ఆప్షన్ నెంబర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, నాం పూర్ణచందర్, సర్పంచ్ రేగూరి రవీందర్‌రెడ్డి, ఈసం సమ్మయ్య, ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, రుద్ర ఓయిన మల్లేష్, మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, రైతు సంగం అధ్యక్షులు రవీందర్ రావు, సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, ఉటలన మోహన్, డి.సంజీవ, దూడపాక రాజేందర్ పిఎసిఎస్ డైరెక్టర్, మండల ప్రసార కార్యదర్శి ఓదెల మొండయ్య, ఇ.సాంబయ్య, బిక్కు స్వామి, ఆలు నాయక్, హేమ, మీటు నాయక్, కుమ్మరి కుంట్ల చిన్న స్వామి, ఆముదాల కుమారస్వామి, బిక్కు, రాజాలు, ఇ.మంతియా తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో బిజెపి ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ నిరసన జ్వాలలు

**బిజెపి ప్రభుత్వంపై నిప్పులు కక్కిన నాయకులు**

**ములుగు రహదారిపై రాస్తారోకో, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**మోడీ ప్రభుత్వ నడ్డి విరస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, జడ్పీటీసీ సకినాల భవాని**



ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :
నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను నిరసిస్తూ ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన జ్వాలలు పెల్లుబికినాయి. ఏకంగా ములుగు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, రోడ్డుపైనే కట్టెల పొయ్యిపై వంటా వార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీ సకినాల భవానిలతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచి పేదల నడ్డి విరుస్తుందని తెలిపారు. తాజాగా పెంచిన రూ. 50 లతో గ్యాస్ సిలిండర్ ధర 1175 రూపాయలకు చేరిందని అన్నారు. నల్ల ధనం వెలికి తీస్తానని గతంలో చెప్పిన మోడీ నేటికి తీసింది ఏమీ లేదని, 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేసిందని లేదని ఆయన తెలిపారు. సామాను ్యలపై జీఎస్టీ రూపంలో పన్నులు బాదిన మోడీ, నిత్యం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. తెలంగాణ లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం బిజెపి ప్రభుత్వానికి నిత్యకృత్యమైందని, రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పనిచేస్తుందని బాదం ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, ఎంపీటీసీలు ఇండ్ల రాజు, మాచర్ల ప్రభాకర్, జన్నారపు శ్రీను, ఆత్మ చైర్మన్ చందా చక్రపాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూక్య పాప, మండల యూత్ అధ్యక్షులు బైకాని సాగర్, భూక్య పాప, మైనార్టీ అధ్యక్షులు రాజా హుస్సేన్, నాయకులు బుల్లెట్ ఓదెలు, గడ్డమీది భాస్కర్, మేడారం ట్రస్టు డైరెక్టర్ ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణ, ఖాసీం, నగేష్, బల్గురి నవీన్, అప్పాజీ, ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## గ్యాస్ రేట్ల పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెం ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం పెంచి న వంట గ్యాస్ రేట్లపై ఆగ్రహించిన బిఆర్ఎస్ నాయకులు కన్నాయి గూడెం మండల కేంద్రంలో స్థూపం మూలమలుపు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో ప్రదర్శన నిర్వహించి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుబ్బులు సమ్మయ్య మాట్లాడుతూ.. ఇప్పటికే అనేక పర్యాయాలు వంటగ్యాస్ రేట్లు పెంచడం వలన సామాన్యులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని డిఆమండ్ ఏస్తూన ఇనాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిలాలన అధ్యక్షులు, పళ్ల బుచ్చయ్య, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పూజరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు, చిన్న కృష్ణ, ముత్తయ్య, మధుకర్, నారాయణ, గుర్రేవుల గ్రామ అధ్యక్షులు వాసంపల్లీ రాంబాబు, పూజారి శ్రీనివాస్, కృష్ణారావు, రాంబాబు, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, రవి, సారయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రయోగాలకు కిట్లు ఉపయోగపడతాయి

**-జిల్లా ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డి**



గోవిందరావుపేట ప్రభాతవార్త:
సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోడి విద్యాసాగర్ విద్యార్థులకు అందించిన కిట్లు సైన్స్ ప్రయోగాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ములుగు జిల్లా విద్యాశాఖ ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ చల్వాయి దుంపెల్లి గూడెం గోవిందరావుపేట గర్ల్స్ గోవిందరావుపేట గౌటహ మోడల్ స్కూల్ కేజీబీవీ చల్వాయి పాఠశాలలకు సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోడి విద్యాసారగ్‌రావు సైన్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు సైంటిఫిక్‌గా ఎదగడానికి సైన్స్ పాఠం ప్రయోగాలు చేసి నేర్చుకోవడానికి ఈ ఉపకరణాలు ఉపయోగపడతాయిన వీటిని సైన్స్ టీచర్లు విద్యార్థులకు అందుబాటుల ఉంచి ప్రయోగాలు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్వై జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ రాజేశ్వర, గోవిందరావుపేట ఎంఈఓ గొందిదివాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజాముద్దీన్, పాశం సంజీవరెడ్డి, వాసువదేవ రెడ్డి, కొమరపాలెం సమేశ్వరరావు, చాప బాబు దొర, సోలిపురం చంద్రారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ప్రసాద్, ఉప్పుతల మురళీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా నిధులతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి

## పనులను ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరం 21వ డివిజన్ పరిధి ఎల్‌బినగర్‌లోని హిందు ముక్తిస్థల్(మోడల్ హిందు స్మశానవాటిక)లో మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక నిధులు (జీవోనెమ్ 65) రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను వరంగల్ (తూర్పు) శాసన సభ్యులు నన్నపునేని నరేందర్‌తో కలిసి మేయర్ గుండుసుధారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ పూర్ఖాన్, చింతాకుల అనిల్, సురేష్‌జోషి, బాల్నె సురేష్, మాజీ కార్పొరేటర్ రామబాబు, స్థానిక నేతలు, బూర రాంచందర్, గోరంగల రాజు, పడాల నర్సింగరావు, ఉప్పుల రమేష్, బల్దియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

## కార్పోరేటర్ ఈధురు అరుణ విక్టర్

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 03:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఖలా వరంగల్ మండలంలోని నాయుడు పంపు పెట్రోల్ పంపు నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా కార్పోరేటర్ ఈధురు అరుణ విక్టర్ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అడ్డగోలుగా నిత్య అవసర ధరలతో పాటు గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సామాన్య ప్రజల నడ్డి విరచడమేనని అన్నారు. మోడీ పాలనలో సామాన్య వంట గదుల్లో మంటలు రేగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ తనంగా దాడి చేస్తుందని అన్నారు. ద్రవ్యోల్బనంను కట్టడి చేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర ప్రభుత్వం అసమర్ధ పాలనపై బిఆర్ఎస్ ఎప్పుడూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్, కార్యదర్శి నోముల హనమాన్ రెడ్డి, మాచర్ల కుమార స్వామి, ఎండి.యాకుబ్ ఖాన్, జోగిరెడ్డి క్రాంతి, కావటి సారయ్య, కొమ్ము సదానందం, స్వామి, ఉసిల్ల కుమార్, వంశీ, సాదు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన గందె కల్పన నవీన్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సువర్ణ కాంప్లెక్స్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రేశపెడుతూ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు నేరుగా అందేలా బీఆర్ఎస్ స్థానిక నాయకులు చొరవ తీసుకుంటూ సంక్షేమ పథకాలలో ఒకటైన కంటి వెలుగు కార్యక్రమంను స్థానిక కార్పోరేటర్ స్వయంగా పాల్గొని పేదలకు కంటి వైద్య నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు చేయించి వారి యొక్క కంటికి సరైన కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశాయిపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా.భరత్‌కుమార్, కంటివెలుగు ఎం.ఓ డాక్టర్ సాపురా, ఆప్టోమెట్రిస్ట్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైసోర్ రమాదేవి, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, ఏమ్.ఎన్‌వో రామారాజేష్‌ఖన్నా, ఏఎన్ఎంలు సులోచన, ఎం.కోమల, మెర్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ శృతి, ఆశా కార్యకర్తలు అనిత, మారియా, నజియా, డివిజన్ కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# నోటీసులు ఇవ్వకుండానే రోడ్డు విస్తరణ పనులు చేస్తారా?

## నర్సక్కపల్లి గ్రామంలో రోడ్డు విస్తరణలో ఇండ్ల నిర్వాసితుల అభ్యంతరాలు

## గ్రామ సర్పంచ్‌పై గ్రామస్తుల ఆగ్రహం...



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ అభివృద్దిలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆద్వర్యంలో చేపడుతున్న రోడ్డు విస్థరణలో ఇండ్లు.ఇండ్ల స్థలాలు కోల్పోతున్న ఇండ్ల నిర్వాసితులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఇండ్లు,ఇండ్లు స్థలాలు కూల్చే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పరిదిలో 23 ఫీట్ల వెడల్పులో గ్రామ సర్పంచ్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.ఈ పనులను గ్రామస్తులు నిరాకరిస్తూ ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోతున్నామని గ్రామ సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమతులు లేకుండానే రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారని వారు ఆరోపిస్తూ చేస్తున్న విస్తరణ పనులను ఆపే ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా కొందరు నిర్వాసితులు మీడియా సమక్షంలో వారి గోడు వెల్లడిస్తూ గ్రామంలో రోడ్డు విస్థరణలో ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోతున్న వారితో గ్రామ పంచాయతీ పరిదిలో బహిరంగ సభ ఏర్పాటు చేయకుండా నిర్వాసితుల అనుమతులు లేకుండానే పనులు చేపడుతున్నట్టు వారు తెలుపుతున్నారు. గ్రామ సర్పంచ్‌పై పలు ఆరోపణలు చేస్తూ గ్రామ సర్పంచ్ బెదిరిస్తూ పనులు చేస్తున్నట్లు వారు తెలుపుతున్నారు.వీరి తరుపున గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్ మాట్లాడుతూ...గ్రామంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు అందరికి అవసరమైనప్పటికీ నష్టపోతున్న నిర్వాసితుల అభిప్రాయంతో వారి అనుమతులతో పనులు చేయాలని వారు కోరారు.రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి గత కొన్ని నెలల క్రితం కొందరికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వగా అందులో కొందరు ఇండ్లు కూల్చివేసి నూతన ఇండ్ల నిర్మించుకోగా ఇంత వరకు వారికి బిల్లు రాలేదని తెలిపారు. గ్రామ నాయకులు, పాలకులు నిర్వాసితులను మభ్యపెట్టి పనులు చేస్తున్నారని వారికి వెంటనే నష్టపరిహారం చూపిన తర్వాతే పనులు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతే కాకుండా గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యత లోపం ఉందని వారు ఆరోపించారు.అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.కొందరు ఇండ్ల నిర్వాసితులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా పనులు చేస్తే కోర్డుకు పోవడానికైనా సిద్ధమేనని పలువురు వెల్లడించారు.ఇందులో భాగంగా రోడ్డు విస్తరణలో మద్యలో ఉన్న తాటి చెట్టును తొలగించే ప్రయత్నం చేయగా గీతాకార్మికులు అడ్డుకోవడం జరిగింది.

### గ్రామ సర్పంచ్ వివరణ

గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డిని వివరణ కోరగా గ్రామ అభివృద్దిలో భాగంగా గ్రామంలో రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించి 36 ఫీట్లు వెడల్పు చేయడానికి తీర్మాణం చేసినట్లు వారు తెలిపారు. దాదాపు తొంబై శాతం రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. రోడ్డు విస్థరణలో గ్రామస్తులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా పూర్తి చేస్తామన్నారు.రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న 16 మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇందులో ముగ్గురు ఇండ్లు కట్టుకున్నారు. ఇండ్లు మంజూరయిన ప్రతి ఒక్కరికి బిల్లులు వచ్చేలా చేస్తామని తెలిపారు.గ్రామ అభివృద్దికి ప్రతీ ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా

# పరీక్షలకు సిద్ధం కావాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని



**వెంకటాపూర్, మార్చి 3, ప్రభాతవార్త :**

పదవ తరగతి విద్యార్థులు వార్శిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10 వ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు వార్శిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఫైనల్ పరీక్షలకు సిద్ధమై, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన తెలిపారు. పరీక్షలు ఇంకా నెలరోజులు మాత్రమే ఉందని, విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరుకావాలని సూచించారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, రాష్టంలో ములుగు జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రీ ఫైనల్-1 సమాధాన పత్రాల మూల్యాంకం ఆధారంగా విద్యార్థుల స్థాయిని పరిశీలించి ఏ,బి,సి గ్రూపులుగా విభజించాలని, వారి స్థాయిని బట్టి ప్రత్యేక శ్రద్ద వహించాలని, 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి ప్రతిరోజు అల్పాహారం నిమిత్తం 15 రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని, పౌష్టికాహారం ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయులు ఫిరోజ్, అంబేద్కర్, కిరణ్, సాంబయ్య,శ్రీనివాస్,రికార్డు అసిస్టెంటు సత్యం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# నాణ్యత పేరుతో నకిలీ ఆయిల్ దందా తస్మాత్ జాగ్రత్త

## పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలోని సరూర్ నగర్ పరిధిలో కొంత మంది వ్యాపారస్తులు క్యాస్ట్రాల్ ఆయిల్ పేరుతో నగరంలో నకిలీ ఆయిల్ బహిరంగంగా తయారు చేస్తున్నారని పలువురు వినియోగదారులకు సదరు కంపెనీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. కాగా నగరంలోని పలు చోట్ల కంపెనీ సిబ్బంది తనిఖీ చేయగా నకిలీ ఆయిల్ బండారం బయపటడింది. క్యాస్ట్రల్ ఆయిల్ పేరుతో నకిలీ ఆయిల్ విక్రయిస్తున్న ఆరు చోట్ల సరూర్నగర్ పోలీస్‌స్టేషన్లో క్యాస్ట్రాల్ ఆయిల్ కంపెనీ యాజమాన్యం తరుపున కంపెనీ లీగల్ అథారిటీకి చెందిన రాజేష్‌కుమార్ ఫిర్యాదు చేయగా ఇటీవల సరూర్నగర్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లుగా సంబంధిత ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ త్వరలో గ్రేటర్ వరంగల్ మహానగరంతో పాటు మిగతా నగరాలలో కూడా తనిఖీలు నిర్వహిస్తామని వినియోగదారులు ఆయిల్ కోసే ముందు క్యూఆర్ కోడ్ అనుసరించి విక్రయించాలని రాజేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.



# పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా మండలంలో ధర్నా

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 03:**

కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా హసన్‌పర్తి మండలంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పాల్గొన్ని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అడ్డగోలుగా నిత్య అవసర ధరలతో పాటు గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సామాన్య ప్రజల నడ్డి విరచడమేనని అన్నారు. మోడీ పాలనలో సమాన్య వంట గదుల్లో మంటలు రేగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ తనంగా దాడి చేస్తుందని అన్నారు. ద్రవ్యోల్బనంను కట్టడి చేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర ప్రభుత్వం అసమర్ధ పాలనపై బిఆర్ఎస్ ఎప్పుడూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవిందర్ రావు, ఆయా మండల ప్రజాప్రతినిధులు హహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఉన్నత వర్గాల కోసం కొమ్ము కాస్తుంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

### పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా ఐనవోలులో ధర్నా

### కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్,ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల పంపిణీ

**ఐనవోలు,మార్చి03,ప్రభాతవార్త**
బిజెపి ప్రభుత్వం ఉన్నత వర్గాల కోసం కొమ్ము కాస్తూ ఆదాని,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం గా ్యస్ సిలిండర్‌తో పాటు నిత్యవసర సరకుల ధరలను పెంచి పేదవాడి నడ్డి విరుస్తుందని ధ్వజమెత్తారు.2014 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న గ్యాస్ ధర రూ.410 కే అప్పుడు బిజెపి పార్టీ నేతలు గగ్గోలు పెట్టారని ఎనిమిదిన్నర ఏళ్లలో 270 శాతం పెంచిన ఘనత మోడీకే దక్కిందని ఎద్దేవా చేశారు.నాడు బిజెపి అధికారంలోకి వస్తే గ్యాస్ ధర పెంచామని చెప్పిన మోడీకి ఏ విధంగా ప్రజలు రుణం తీర్చుకుంటారో ఆలోచన చేయాలని హితబోధ చేశారు.సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని మోడీ పరిపాలించే గుజరాత్ రాష్ట్రంలో 700 ఫించన్ ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సంక్షేమం,అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఇబ్బంది పెడుతుందని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం అన్ని విధాల తెలంగాణకు అన్యాయం చేస్తుందన్నారు.కట్టెల పొయ్యిపై వంట వార్పు చేసి నిరసన తెలిపారు.అనంతరం రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 53మంది లబ్ధిదారులకు రూ.53లక్షల 61వేల పైచిలుకు కళ్యాణలక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.19మంది లబ్ధిదారులకు రూ.5లక్షల 98వేలు,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 28మందికి 50వేల చొప్పున14లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్,స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవిలత, ఎంపీడీవో వెంకటరమణ, తహశీల్దార్ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ, మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్‌లు కత్తి దేవేందర్,కర్మిళ్ల ప్రేమలత చందర్‌రావు, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, కంజర్ల రమేష్, కట్కూరి రాజమణిబెన్‌సన్, పోలేపాక స్వర్ణరవి, వెంకట్‌రెడ్డి, బరిగెల ఆరోగ్యం, యాకర మంజుల యాదగిరి, రజిత, ఎంపీటసీలు మెరుగు రాజేందర్, తాటికాయల రమేష్, కద్దూరి రాజు, చాట్ల అరుణ, సోమేశ్వర్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మండల నాయకులు మరుపట్ల నరేష్, దుప్పెల్లి కొమురయ్య, బరిగెల సదానందం, పల్లకొండ సురేష్, వడిచర్ల శ్రీనివాస్, గూబ అరుణ ౼కుమార్, అబ్బాస్‌అలీ, కొమలత, సింగారపు రాజు, పరమేష్, యాకయ్య, సుధీర్, కంకర శ్రీనివాస్,కట్కూరి రాజు, దేవదాస్,తండా వెంకన్న, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వంటగ్యాస్ ధరల పెంపుకు నిరసనలతో భగ్గుమన్న ఓరుగల్లు

## చౌరస్తాలో కట్టెల పొయ్యిలతో పెద్ద ఎత్తున దర్నా తూర్పు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కదం తొక్కిన మహిళా లోకం



ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 28వ డివిజన్ వరంగల్ చౌరస్తాలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మోడి సర్కారు ఇచ్చే కానుక ఈదేనా అని మీడియా సమక్షంలో ప్రధాని నరేంద్రమోడీని సూటిగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న దోపిడి విధానం పెంచుతూ నిత్యవసర వస్తువులను కొనుగోలు చెయ్యలేని దుస్థితిలో ప్రజలు ఉన్నారని కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పేద ప్రజలు దినదిన గండంగా జీవనం కొనసాగిస్తున్నారని పేద ప్రజల నుండి దోపిడి చేసి అంబానీ, ఆదానీలను పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా భారీ ధర్నాలు చేపట్టారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిత్యవసరాల వస్తువులు, పెట్రోల్, డిజీల్ వంటగ్యాస్ ధరలను తగ్గించకపోతే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టామని హెచ్చరించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానాషమీం మసూద్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా దోపిడి విధానం, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలు పెంచి పెద్దవాళ్ల బతుకును చిన్నభిన్నంగా మార్చుతున్న మోడీ సర్కారుకు వ్యతిరేకంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజలు రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెంచడమే పనిగా పెట్టుకొని పేద మధ్యతరగతి ప్రజలకు అవసరమైన వంట గ్యాస్ సిలిండర్‌పై గత కొంతకాలంగా కొద్దికొద్దిగా ధరలను






# పెరిగిన గ్యాస్ ధరలపై నడికూడలో నిరసన కార్యక్రమం



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల పరిదిలోని గ్రామాల ప్రజాప్రతినిదులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,గ్రామాల కార్యకర్తలు,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై మహాధర్నా




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మమైదాన్ సెంటర్లో వంట వార్పుతో రోడ్డుపై బైఠాయించి దర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్య తరగతి ప్రజలపై పెనుభారం మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని గడిచిన 9 సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్ర సర్కారుకు వంతపాడుతూ= ప్రతి బిల్లుకు మద్దతు తెలిపిన విషయాన్ని కూడా రాష్ట్ర ప్రజలు మరువరని రాష్ట్రంలో అన్ని విధాలుగా విద్యుత్, బస్సు చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జిలు, ఇంటిపన్ను చార్జీలు చెత్త పన్ను చార్జీలు అకరికి మద్యంపై వేల కోట్లు పేద ప్రజలపై భారం మోపుతూ ఇలా అన్ని రకాలుగా ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జలగలాగా పేదల రక్తం పిల్చి పిప్పి చేస్తున్నారని, దొంగే దొంగ అన్న విధంగా బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగుచేటు అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం వల్ల గ్యాస్ 500 రూపా యలకే లభిస్తుందని అంతేకాకుండా నిరుపేదల మధ్య తరగతి బతుకులు మారాల ంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మహ్మద్ అయూబ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా బీసీ సంఘాల అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జన్ను రవి, గజ్జల లింగన్న, గొల్లెన రవి, జన్ను వివేక్, ఆదాం, గిన్నారం రాజు, జన్ను జీవన్‌వేణు, తజమముల్ మన్సూర్ జాని, ఖాజాపా షా, రజీయా, కిన్నెర రవి, దాదాపుగా 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంధ్ర ప్రభుత్వం నిర్ణయాలపై బిఆర్ఎస్ ధర్నా

**భీమదేవరపల్లి ప్రభావార్త మార్చి 03:**
కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మారుపాటి మహెందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాలో జడ్పిటిసి చైర్మన్ మారపెల్లి సుధీర్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధికి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అందాలని సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, మండల రైతు సమన్వయ సమితి రోఆర్డినేటర్ లాజరస్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ ప్రభాకర్, మాణిక్యాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల రవి, రంగయ్య పల్లి సర్పంచ్ హమారాము, ముల్కనూర్ ఎంపిటిసిలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేశ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజు. గుడికందుల పూర్ణచందర్, వల్లెపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వచ్ఛతా ప్రణాళిక గ్రామాభివృద్ధికి కీలకం

**- జడ్పీ సీఈవో వసంత**



జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త : స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్ టు 3 శిక్షణ ముగింపు సమావేశం జనగామ మండలపరిషత్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం సభ్యులు, క్షేత్రస్థాయి సహాయకులు, సెర్ప్ వీఓఏ తదితరుల సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాటాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ అంటే సంపూర్ణ సుదీర్ఘ స్వచ్ఛత కార్యక్రమం అని, గ్రామాల స్వచ్ఛతకోసం అందరు పాటుపడాల్సిందిగా కోరారు. పెద్దతండా గ్రామంలో క్షేత్రస్థాయిలో సర్వేచేసి రూపొందించిన గ్రామ స్వచ్ఛతా ప్రణాళిక ప్రతి గ్రామంలో పకడ్బందీగా రూపొందించి స్వచ్ఛభారత్ పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. స్వచ్ఛ గృహం అని అనగా ఒక ఇంట్లో రెండుగుంతలు మరుగుదొడ్డి ఇంకుడుగుంత పైకప్పు ఏర్పాటుచేసి ప్లాస్టిక్ రహిత ఇంటిగా నిర్వహిస్తున్న పెద్దతండా గ్రామవాసి తేజావత్ భిక్షపతిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి ఇల్లు స్వచ్ఛగృహం కావాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటరన కరుణాకర్, ఎంపీడీవో హాషీం, ఎంపీవో సంపతన, అరవిందన, సుమనన, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి



జఫర్‌గడ్, మార్చి3 ప్రభాతవార్త : అర్హులైనపేదలందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు. తమ్మడపల్లి జి గ్రామానికి ఎమ్మెల్యే రాజయ్య ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని శుక్రవారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ్మడపల్లి గ్రామానికి ఎమ్మెల్యే రాజయ్య వచ్చిన సందర్భంగా గ్రామానికి పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. వేయి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని మభ్యపెట్టి టీఆర్ఎస్ పార్టీలో కొంతమందిని కూడా చేర్చుకోవడం జరిగిందని, ఇంతవరకు కూడా పేదల కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా కుంటిసాకుతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ఐటీవలి కాలంలో ఎమ్మెల్యే వచ్చినప్పుడు డబుల్‌బెడ్‌రూం ఇండ్లగురించి అడిగితే తన దగ్గర ఏమీలేదని తహసీల్దారన భూమి కేటాయించకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని చెప్పడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలు పెంచి మహిళలను కట్టెలపోయిలకే పరిమితం చేస్తుందని ఎద్దేవా చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇండు లేటాయించని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుండెబోయిన రాజు, కాట సుధాకర్, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్, ఎండి.షబానా, నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

- **రూ.6.15లక్షల బంగారు, వెండి ఆభరణాలు**
- **రూ.40వేల నగదు స్వాధీనం**
- **రిమాండ్‌కు తరలింపు**



జనగామ, మార్చి3 ప్రభాతవార్త : పగటిపూట ఎవరూ లేని ఇండ్లలో చోరీలు, ద్విచక్రవాహనాలను దొంగతనాలకు పాల్పడే ముగ్గురు నిందితులను జనగామ పోలీసులు అరెస్టుచేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులు సిద్దిపేట జిల్లా రాఘవాపూర్ గ్రామానికి చెందిన మణిగండ్ల విజయ్‌కుమార్ (ప్రస్తుతం హైదరాబాద్‌లోని చింతల్‌జీడిమెట్ల), జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంకు చెందిన సామాను శివ, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికిచెందిన లక్కమల్ల రవిల అరెస్టు వివరాలను వెస్‌జోన్ డీసీపీ పి.సీతారాం తెలిపారు. వీరు ముగ్గురునిందితులు చెడు అలవాట్లకు బానిసై జల్సాలు చేస్తూ వారిజల్సాలకు సలువుగా డబ్బులు సంపాదించడంకోసం ఇండ్లతాళాలు పగులగొట్టి బంగారు, వెండి నగలను దొంగిలించి అమ్ముకుని సొమ్ముచేసుకోవడం జరుగుతుందన్నారు. నిందితుడు మణిగండ్ల విజయ్‌కుమార్ ఏడవ తరగతి వరకు చదివి కుటుంబ పరిస్థితులు బాగాలేక చదువుమానేసి తాగుడుకు బానిసై జల్సాలకు అలవాడుపడి పనిచేసే డబ్బులు సరిపోక దొంగతనంతో సులభంగా డబ్బులు సంపాదించాలని పగలు సమయాలలో కాలనీలలో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుని మొదట 2010 సంవత్సరంనుంచి 2023 ఫిబ్రవరి వరకు పెట్‌బషీరాబాగ్ పీఎస్ 30దొంగతనాలు, జీడిమెట్లలో 8, కొత్తగూడెం, సత్తుపల్లిలో 13, వనస్థలిపురం, జడ్చర్లలో పది దొంగతనాలు చేయగా జడ్చర్ల పోలీసులు అరెస్టుచేసి మహబూబ్‌నగర్ జిల్లాజైలుకు పంపించగా అక్కడి నుంచి పీటి వారెంట్‌పై నల్గొండ జైలుకు పంపించారని, నల్గొండ జైలులో ఉన్నప్పుడు బైక్ దొంగతనం చేసిన కేసులో వచ్చిన సామాను శివ, లక్కమల్లు రవి పరిచయమై వారు బయటకు వచ్చి భువనగిరి పీఎస్‌లో మూడు దొంగతనాలు చేసి 20రోజులు జైలులో ఉండి బెయిల్‌పై వచ్చి 2023లో ఖమ్మం ఏరియాలో ఒక దొంగతనం చేయగా ఖమ్మం సీసీఎస్ వారు అరెస్టు చేసి ఖమ్మంజిల్లా జైలుకు పంపించగా ఫిబ్రవరం ఒకటిన బెయిల్‌పై బయటకు వచ్చారని, ఇలా పలుమార్లు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించినా కూడా అతని ప్రవర్తనలో మార్పు రాకుండా యధావిధిగా దొంగతనాలు చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 3న పాల్వంచ నవభారత్ వాడలో ఒక ఇంటి తాళం పగులగొట్టి ఆరు చిన్న ఉంగరాలు, ఒక చిన్న బ్రాస్‌లెట్‌ను ఖమ్మం జిల్లా రేగుల చెలుకకు చెందిన తన స్నేహితుడు అయిన కొర్లపాటి మధు అతనికి పదివేల రూపాయలకు అమ్ముకున్నాడని, సూర్యాపేట జిల్లా పిల్లల మర్రి ఏరియాలో ఒక గ్లామర్ బైక్ దొంగిలించి విజయనగరంకు చెందిన చెరుకూరి శ్రీను అనే అతనికి అమ్మినాడన్నారు. ఆతరువాత సామాను శివతో జనగామలోని వాసవికాలనీలో ఇంటితాళం పగులగొట్టి బంగారం, వెండి నగదు దొంగిలించారని, ఈ క్రమంలో నిందితులు ముగ్గురు శుక్రవారం దొంగిలించిన బంగారం, వెండి ఆభరణాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్లుతుండగా ప్రెస్టన్ పాఠశాల సమీపంలోజనగామ పోలీసులతోపాటు వరంగల్ సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్దనుంచి రూ.6.15లక్షల విలువైన వంద గ్రాముల బంగారం ఆభరణాలు, రెండువందల గ్రాముల విలువైన వెండి వస్తువులతోపాటు రూ.40వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను రిమాండ్ చేసినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొనగా, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ శ్రీనివాస్, సీసీఎస్ఐ సీఐ రమేష్‌కుమార్, ఎస్ఐలు శ్రీనివాస్, జీనత్, రఘుపతి, రుద్రాచారి, సీసీఎస్ ఎస్ఐ రాజేందర్, సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## గ్యాస్ ధరలకుపెంపుకు నిరసనగా ధర్నా

పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంపుకు నిరసనగా శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలుపెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, కోఆప్షన్ సభ్యుడు మదార్, మార్కెట కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాణిక్‌రావు ఠాక్రే ఆదేశాలను పాటిస్తాం

**-సింగపురం ఇందిర**



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి3 ప్రభాతవార్త : డివిజన్‌కేంద్రంలోని తమపార్టీ కార్యాలయానికి గురువారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, ఏఐసీసీ ఇన్‌చార్జి రోహిత్‌చౌదరి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి సంబాని చంద్రశేఖర్‌లు విచ్చేసి తగుసూచనలు చేశారని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే సింగపురం ఇందిర శుక్రవారం తెలిపారు.వారి సూచనల మేరకు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. అదేవిధంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోతామని ఆమె తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మాటిమాటికి వంట గ్యాస్, పెట్రోలు, డీజిలన ధరలు పెంచుతూ పేదోళ్ల ఉసురు పోసుకుంటుందని విమర్శించారు. అటుకేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఇందిర హెచ్చరించారు.

## ఉపాధిహామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



జఫర్‌గడ్, మార్చి3 ప్రభాతవార్త : మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన పనులను సర్పంచ్ తాటికాయల అశోక్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేసే ప్రతీ ఒక్కరు ప్రస్తుత ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకుంటు పనులు చేయాలని, అలాగే ఎండదెబ్బ తగలకుండా టెంట్లు వాడాలని తెలిపారు. ఉపాధిహామీ పథకం పేదప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. కార్యక్రమంలోఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు తాటికాయల సోమ య్య, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేయాలి



పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అనుసరిసునతన్న కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీఐటీయు రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా చందునాయక్ హాజర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొకినకందని, కనీసం మద్దతు ధరల చట్టం చేస్తానని అమలు చేయలేదన్నారు. ఈనెల 11న పాలకుర్తిలో సీఐటీయు రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈసదస్సుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు సోమసత్యం, పి.రాజు, శ్రీలత, కె.రమేష్, జి.రాము, కె.స్వామి పాల్గొన్నారు.

# బీజేపీని గద్దె దించాలి

**రఘునాథపల్లి, మార్చి3 ప్రభాతవార్త :**
కేంద్రంలో మోడీ గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్న మోడీ గద్దె దిగాలని సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కావటి యాదగిరి కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో కేంద్రంలో మోడీ పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా వారి నిరసను తెలియచేస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతు గ్యాస్ ధరను మళ్లీ రూ. 50పెంచడంతో ప్రస్తుతం గ్యాస్ ధర రూ.1160 చేరడంతో మోడీ సామాన్య ప్రజానీకానికి గుదిబండగా తయా రయ్యాడని ఆయన అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యా వసర ధరలతోపాటు పెట్రోల్, డీజిలన, గ్యాస్ ధరలు పెంచు కుంటూ



పోతూ కార్పోరేట్ దిగ్గజం ఆదానికి ఊడిగం చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మడికంటి సోమయ్య, బాల్నె ఉదయ్, పండుగ మల్లేశం, గాలయ్య, ఐలయ్య, పర్శ రాములు, కంబాల వెంకన్న, సింగారపు నర్సింగరావు, నగేష్, భాస్కర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తి దారులకు సన్మానం



**చిల్పూర్, మార్చి3 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో శుక్రవారం ముల్కనూర్ మహిళా సహకార డైరీ ఆధ్వర్యంలో 192గ్రామాలలో 25వేల సభ్యులతో ములకనూరు డైరీ ముందంజలో ఉంది. ఈసందర్భంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్‌క్యాంపు, అత్యధిక పాల ఉత్పత్తి దారులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి హాస్పటల్స్ ఎండి వాసవిరెడ్డి హాజరై పాల ఉత్పత్తి దారులను సన్మానించారు. ఈమేరకు చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికిచెందిన పోలేపల్లి ప్రేమలత 19710లీటర్ల ఆవుపాలు పోయడంలో ద్వితీయ స్థానం వచ్చినందుకు గాను ఆమెను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్కనూరు సహకార సంఘం పాల డైరీ అధ్యక్షురాలు ధనశ్రీ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలి

**జనగామ, మార్చి3 ప్రభాతవార్త :**
జనగామ ప్రభుత్వ ఇంటర్ మీడియట్ కో జూనియర్ కాలేజీలో స్పోర్ట్స్‌డే సందర్భంగా జనగామ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కాలేజీల డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో గట్టు వెంకటేశ్వర్లు మాట్లా డుతూ జరగబోయే పరీక్షలకు విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ర్యాంకులు సాధించాలని, కళాశాల పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో డీఐఈవో బైరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీటీ నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**కొడకండ్ల, మార్చి3 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను నిరసిస్తూ ప్రజలు మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ ఆధ్వర్యంలో మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు రోడ్డుపై భైటాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కెలోతు సత్తమ్మ, మండల ప్రజా ప్రతినిధులు, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, జిల్లా మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వానికి మహిళల చేతిలో పతనం తప్పదు



**రఘునాథపల్లి, మార్చి3 ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాలతో శుక్రవారం బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా కాలి సిలి ండర్ చేతపట్టి కట్టెలపొయ్యితో వంటవార్పు చేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు నామాల బుచ్చయ్య, కావటి రాజయ్య, దొనికెల రమాదేవి, తిప్పారపు రమ్య, శివరాత్రి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌ను తనిఖీచేసిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)గోడౌను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మాసం సాధారణ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి తనిఖీ చేసినట్లుగా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. తనిఖీలలో జనగామ ఈఆర్వో సిహెచన.మధుమోహన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు వి.గంగాభవాని, సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందచేత



**జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :**
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలు, క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నీరజ, సైన్స్ ఉపాధ్యాయులు రాసాల బాలరాజు, కె.మారుతిప్రసాద్, ఎ.లింగారెడ్డి, తహీరా మసూద్ బహుమతులను ప్రధానం చేశారు.

## జనగామ చౌరస్తాలో పొన్నాల లక్ష్మయ్య సందడి..!



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ ఆర్‌టీసీ చౌరస్తాలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య సందడి చేశారు. శుక్రవారం ఉదయం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంతోపాటు జనగామ మండలంలోని గానుగుపహాడ్, వెంకిర్యాల గ్రామాలలో ఆయన పర్యటించారు. అనంతరం రాత్రి 8గంటలకు జనగామ ఆర్‌టీసీ చౌరస్తాకు చేరుకున్నారు. ఈసందర్భంగా కార్యకర్తలతో కలిసి ఛాయ్ తాగుతూ సరదాగా గడిపారు. అటుగా వెళ్లే వారిని అప్యాయంగా పలకరించారు. ఆయన అభిమానులు చౌరస్తాకు భారీగా చేరుకోగా వారితో సెల్ఫీలు దిగుతూ బిజీగా గడిపారు. చాలా రోజుల తరువాత జనగామకు వచ్చిన పొన్నాల లక్ష్మయ్యను చూసి కార్యకర్తలు సంతోషం వ్యక్తంచేశారు.

# పిల్లల సంరక్షణ కోసం ఏర్పాట్లు చేయాలి

కోల్‌బెల్ట్, మార్చి03, ప్రభాతవార్త

సింగరేణి మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ కోసం క్రెచ్ ఏర్పాటు చేయాలని సీఐటియు భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి జీఎం, ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ మహిళలు పని స్థలాల్లో ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం పిల్లలు ఆడుకునే విధంగా తగు ఏర్పాట్లు చేయటంతో పాటు ఇందు కోసం ప్రత్యేకంగా ఒకరిని నియమించాల్సి ఉందని అన్నారు. మెటర్నీటి అమెండ్మెంట్ యాక్ట్ 2017 ప్రకారం 50 మంది మహిళలు కాని అంతకంటే ఎక్కువ మంది ఉన్న సందర్భంలో క్రెచ్ ఏర్పాటు చేయాల్సి న భాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. సింగరేణి జీఎం కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, ఏరియా ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులకు ఇటువంటి సౌకర్యం లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాజ్యలక్ష్మి, ప్రసన్న, ప్రతిభ, రాణి, ప్రీతి, భాగ్యలక్ష్మి, శేషారత్నం, శ్వేత, రేవతి, సలేహాబాను, కుమారి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కొడవటంచ జాతరకు బస్ సర్వీస్

భూపాలపల్లిరూరల్, మార్చి03, ప్రభాతవార్త

రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి బస్‌స్టేషన్ నుండి బస్ సర్వీస్‌ను భక్తుల సౌకర్యం కోసం నడిపించటం జరుగుతుందని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు భక్తుల సౌకర్యం కోసం భూపాలపల్లి బస్‌స్టేషన్ నుండి చెల్పూర్, భాగిర్థిపేట మీదుగా బస్ సర్వీస్‌ను నడిపించటం జరుగుతుందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ

భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త



గుండెపోటుతో కుప్పకూలిన యువకుడికి ప్రాణం పోసిన రేగొండ కానిస్టేబుల్ కిరణ్‌సింగ్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి శుక్రవారం తమ కార్యాలయంలో అభినందించారు. 5 వేల నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. బుధవారం రాత్రి రేగొండ మండల కేంద్రంలో బస్టాప్ వద్ద పొడిచి వంశీ అనే యువకుడు హార్ట్ ఎటాక్ వచ్చి పడిపోగా గమనించిన కానిస్టేబుల్ కిరణ్‌సింగ్ సీపీఆర్ నిర్వహించారు. దీంతో 15 నిమిషాల్లో వంశీ శ్వాసతీసుకోవటం జరిగింది. అనంతరం ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి పరకాల ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో రక్షించిన కానిస్టేబుల్ అందరికి ఆదర్శంగా నిలివారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ బండ సతీష్, సీసీ ఫసీయొద్దిన్ పాల్గొన్నారు.

## డీజీఎంను సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు

భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త



భూపాలపల్లి పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాంకు డిప్యూటి జనరల్ మేనేజర్ పర్సనల్‌గా పదోన్నతి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఐఎన్‌టియుసి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, నాయకులు వేణుగోపాల్, బండి శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, లక్ష్మినారాయణ, కుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలి

-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై సిలిండర్‌లతో బైఠాయింపు

గణపురం, మార్చి 3, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని గణపురం మండలకేంద్రంలో రహదారిపై బిఆర్ఎస్ నాయకులు గ్యాస్ సిలిండర్‌లతో రోడ్డుపై బైఠాయించారు. ఈసందర్భంగా పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ..పెంచిన గ్యాస్ ధర కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేఖిస్తూ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు మండల అధికార ప్రతినిధి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదిద ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసిందని అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడిపై భారం వేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, బసవరాజుపల్లి సర్పంచ్ చెరువు కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి భాస్కరరావు, పొన్నగంటి మలహారరావు, గుర్రం తిరుపతి, కసిరెడ్డి వెంకన్న, రత్నం రవి, నేతాజీ సాంభయ్య, కట్ల శంకర్, డాక్టర్ జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

చిట్యాల, మార్చి 3, ప్రభాతవార్త



పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాంచందర్, మెరుగు సంపత్, ఎంపిపి దావు వినోద, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, వైస్ ఛైర్మన్ గణపతి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహ్మద్, నాయకులు దావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, వీరారెడ్డి, జన్నె యుగేంధర్, రమణాచారి, బుర్ర రాజు, శ్రీధర్, పాపిరెడ్డి, రాజేందర్, ప్రభాకర్ రెడ్డి, ఒదేలు, మహిళా నాయకురాలు మల్లక్క, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

చిట్యాల, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని జడల్‌పేట క్రాస్ వద్ద అక్రమంగా తరలిపోతున్న నాలుగు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండలంలోని నైన్‌పాక గ్రామం నుంచి అక్రమంగా తరలిపోతున్న నాలుగు ఇసుక ట్రాక్టర్‌లు జడల్‌పేట క్రాస్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు పట్టుబడినట్లు ఎస్ఐ చెప్పారు. వాటిని తనిఖీ చేయగా వారివద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్ యజమానులైన కోటిలింగం, సతీష్, లింగారావు, సంపత్‌లకు చెందిన ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర మహసభను విజయవంతం చేయాలి

గణపురం, మార్చి 3, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహసభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు తిక్క సంపత్, మండల అధ్యక్షుడు శనిగారపు రాజేందర్ తెలిపారు. హైదరాబాద్లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించే రాష్ట్ర మహసభలకు మండల, జిల్లాల నుండి ప్రజలు కులమతాలకు అతీతంగా అధిక సంఖ్యలో రావాలని వారు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రాష్ట్ర మహసభ పత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు చిలువేరు ఉదయకర్, గడ్డం సదయ్య, సమ్మెర్ల నరేష్, పెంద్యాల తిరుపతి, చిట్యాల చింటూ పాల్గొన్నారు.

## గోశాలకు దానబస్తా అందజేసిన ఓంకార్ దంపతులు

గణపురం, మార్చి 3, ప్రభాతవార్త

గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాలకు మండలకేంద్రానికి చెందిన ఆరెల్లి ఓంకార్ జ్యోతి దంపతులు, పవనసుత సెల్ వరల్డ్ నిర్వాహకులు ఆలయానికి దాన బస్తాలు అందజేశారు. వివాహా వార్షికోత్సవం సందర్భంగా గోశాలకు దానబస్తా అందజేసినందుకు ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు నరేష్ ఓంకార్ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ గణేష్, పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆ రెండు పార్టీలకు చెందిన నాయకులు టమాలు విసరటం, ప్లెక్సీలను చింపుకోవటం వంటి చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మతిస్థిమితం కోల్పోయి ఇటువంటి దుర్మార్గపు పనులకు పాల్పడటం సరికాదని అన్నారు. వారు చేసిన తప్పులకు భూపాలపల్లి పట్టణంలో 144 సెక్షన్ విధించటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై ఆధారాలు సేకరించి కోర్టుకు అప్పగించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు బట్టు రవి, తుమ్మేటి రాంరెడ్డి, తోట ఒదెలు, జోగుల కుమార్, గాలిబ్, కందాటి సత్తిరెడ్డి, గట్టయ్య, శ్రీనివాస్, రఘుపతి, కోరే సుధాకర్ పాల్గొన్నారు.



# నిత్యం ఎక్కడో ఒకచోట ప్రజలపై కుక్కల దాడి

-కుక్కల నియంత్రణ కోసం కోట్లల్లో ఖర్చుచేసినా దక్కని ఫలితం-ఆసుపత్రులకు క్యూ కడుతున్న కుక్కకాటు బాధితులు



మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త: ఈమధ్య కాలంలో ఏ ప్రాంతానికి వెళ్లినా కుక్కల దాడులపై ప్రజల్లో చర్చ జరుగుతుంది. మనషులపైనే కాకుండా ఏకంగా జంతువులపైన కూడా కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. ఇంతా జరుగుతున్నా వీది కుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శునకాల దాడుల్లో చిన్నపిల్లలే ఎక్కువ బాధ్యులుగా ఉన్నారని కొంతమంది బైకులపై వెళ్లాలంటే భయపడుతున్నారు. అంతేకాకుండా పిల్లలను బయటకు పంపాలంటే భయమేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కుక్కలు వీదులల్లో తిరుగడం వల్ల భయాందోళనకు గురిచేస్తున్నాయని నిత్యం ఎదో ఒకచోట ప్రజలపై దాడులు చేస్తున్నాయని ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లావ్యాప్తంగా వీదికుక్కలు హడలెత్తిస్తున్నాయి. కుక్కల నియంత్రణ కోసం కోట్లు ఖర్చుచేసినా ఎలాంటి ఫలితం లేదని ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో బాధితులు చేరుతున్నారని అన్నారు. శునకాల దాడుల్లో చిన్నపిల్లలే ఎక్కువగా ఉన్నారని ముఖ్యంగా గ్రామాలతోపాటు తండాలల్లో ఎక్కడ చూసినా వీదికుక్కల సంచారం ఉంటుందని ఇలాంటి సమయంలో రాత్రి వేళల్లో పనుల కోసం వెళ్లాలంటేనే భయమేస్తుందని అధికారులు ప్రత్యేక చొరవ చూపి వీదికుక్కల నియంత్రణను చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## కేంద్రప్రభుత్వం మెడలు వంచి ధరలు తగ్గిస్తాం..



మరిపెడ,మార్చి03,ప్రభాతవార్త: దేశ ప్రధాని మోదీ మెడలు వంచి నిత్యవసర ధరలను తగ్గిస్తామని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత ప్రజలకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధిగృహం ఎదుట గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా ఆందోళన చెపట్టారు. అనంతరం ధర్నాలో ఆమె మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నిత్యవసర సరకుల ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. మోదీ ప్రభుత్వం దేశ ప్రజల కష్టార్జితాన్ని ఆదాని,అంబానిలకు దోచిపెడుతుందని ఆరోపించారు. బీజేపీ,కాంగ్రెస్,వైఎస్సార్‌టిపి పార్టీలు ఎన్ని యాత్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, డి ఎస్ రవిచంద్ర, ఎంపిపి గుగులోతు అరుణ, జెడ్పిటిసి శారధరవీందర్, సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, కుడితి మహేందర్‌రెడ్డి,రవీందర్, రాంబాబు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటకు మరిన్ని వరాలు కురిపించాలి



మహబూబాబాద్, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాను ప్రసాదించడం జిల్లాప్రజలకు వరం అని అలాగే ఈ జిల్లాకు మరిన్ని వరాలు, వనరులు అందించాలని సీఎం చంద్రశేఖర్‌రావుకు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ విన్నవించుకున్నారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలసి జిల్లాలోని కేసముద్రంకు ఫైర్‌స్టేషన్, మల్యాలలో హార్టికల్చరల్ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వేడుకున్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులు సీఎం కేసీఆర్ ఎనమిదిన్నర సంవత్సరాల్లోనే చేశారని, జిల్లాకు మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాన్ని అందించారన్నారు. నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా మహబూబాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు జిల్లా ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ఆయన వెంట సతీమణి సీతామహాలక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, సుదగాని మురళి,నాయిని రంజిత్, ఖాసీం, గుండా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్‌లను బలహీనపరుస్తున్న బీజేపీ ప్రభుత్వం



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి03,ప్రభాతవార్త: కేంద్రబడ్జెట్‌లో నిధుల కోత పెట్టి బీజేపీ ప్రభుత్వం ఐసిడిఎస్‌లను బలహీనపరుస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోతు సరోజ, సీఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు అన్నారు. అంగన్వాడి మూడురోజుల సమ్మె ముగింపు సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. కేంద్రబీజేపీ ప్రభుత్వం గ్రామీణప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. కేంద్రబడ్జెట్ నిధుల్లో కోతపెట్టి ఐసిడిఎస్‌ను ప్రైవేట్‌సంస్థకు అప్పగించే చర్యలను విరమించుకోవాలన్నారు. రక్తహీనత, శిశుమరణాలరేటు,పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, స్నేహబిందు, మల్లికాంబ, సుజాత, శివకుమార్, రఫియా,జ్యోతి, సులోచన, రమాదేవి, స్వరూప, నీలాదేవి,సరోజ, కుమ్మరికుంట్ల నాగన్న,దుండి వీరన్న,దాసరి మల్లేష్,పొతుగంటి మల్లయ్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ పెంపుపై బిఆర్ఎస్ నిరసన

బయ్యారం మార్చి3 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ దరలకు నిరసనగా బిఅర్ఎస్ శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లో గంటపాటు దర్నా చేసి మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,మహబూబాబాద్ జడ్పి చైర్మన్ కుమారి అంగోత్ బిందులు మాట్లాడుతూ సామాన్యుడికి గుదిబండలా మారిన వంట గ్యాస్ దరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.బిజెపి అదికారంలోకి వచ్చిన నాటి నుండి దరలను పెంచుతూ సామాన్యుడి నడివిరుస్తున్నదని అరోపించారు.ఎనిమిదిఏండ్లకింద 400వందల రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు 1200వందకు పెరిగిందని దరలను పెంచి సామాన్యుడు మోయలేని బారం మోపడంలో మోడి ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందని అన్నారు.పెంచిన గ్యాస్‌దరలను వెంటనే తగ్గించాలని లేదంటే తమ పార్టీఅద్వర్యంలో అందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారిపై జడ్పి చైర్మన్ ,ఎమ్మెల్యేల అద్వర్యంలో గంటపాటు అందోళనలు చేపట్టడం వల్ల వహనాలు అరకిలో మీటరు దూరం వరకు నిల్చిపోయినవి.ఈ దర్నాలో యంపిపి చేపూరి మౌనిక,వైస్ యంపిపి తాతా గణేష్, సొసైటి చైర్మన్ మూలమదూకర్ రెడ్డి, తిరుమల శైలజాప్రభా కర్‌రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, భద్రయ్య, గంగుల సత్యనారాయణ, కోటమ్మ, బ జగన్ , మమత, వీరబోయిన కవిత, రేఖ ఉప్పలయ్య సోమిరెడ్డి, అంగోత్ శ్రీకాంత్‌నాయక్, ఎనుగుల అయిలయ్య, జర్పులశ్రీను, చాపలవెంకన్న, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం రవిందర్‌రెడ్డి,తొట్టి క్రిష్ణ ,బొబ్బిలి కిరణ్,సూరం సుదాకర్‌రెడ్డి,తిరుమలప్రభాకర్‌రెడ్డి,ఎనుగుల రాకేష్,రామారావు,లక్ష్మణ్ ు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మహబూబాబాద్ రూరల్,మార్చి03,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి చదువుపట్ల శ్రద్ధచూపి భవిష్యత్తు తరాల కోసం ఆలోచన చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రె శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేంనూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తొటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడంతో తమ అనుభవాలను తెలుసుకోవచ్చని దీంతో విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీసేందుకు ఉపాధ్యాయ పాత్ర పట్ల గౌరవాన్ని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ స్వామినాదబాబు, బాగ్య, రాచకొండ ఉపేందర్, కె.శ్రీనివాస్,వై.అశోక్, వీరన్న, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమాలకు పాల్పడొద్దు



మరిపెడ,మార్చి03,ప్రభాతవార్త: ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలని, వ్యాపారులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని టాస్క్‌ఫోర్స్ ఎస్సై మధువర్మ అన్నారు. శుక్రవారం ఉల్లెపల్లి, విస్సంపల్లి గ్రామాల మద్యలో తనిఖీలు నిర్వహించగా బులోరావాహనంలో 1200కెజీల నల్లబెల్లం కనిపించగా దానిని స్వాదీనపరుచుకొని ,బాల్యతండాకు చెందిన సంతోష్, గుట్టకింద తండాకు చెందిన రవిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది సంజీవరావు, సత్యప్రసాద్, శ్రావణ్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



మహబూబాబాద్,మార్చి03,ప్రభాతవార్త: పారిశుద్ధ్య కార్మికులు పనిపైనే కాకుండా తమ ఆరోగ్యాలపైన కూడా దృష్టిపెట్టాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బందికి అవసరమగు కిట్‌లను అందజేశారు. నిత్యం ప్రతివార్డులో చెత్తచెదారం లేకుండా శుభ్రం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న కార్మికులు తమ ఆరోగ్యానికి హాని కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు బాగునప్పుడే మానుకోట మున్సిపాలిటీ కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణ

**మహబూబాబాద్:** టైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ ద్వారా షెడ్యుల్ కులాల యువతియువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డేటాఎంట్రీ ఆపరేటర్,బిపిఓ(వాయిస్) కోర్సులకు పది నుండి డిగ్రీలోపు విద్యార్థులు, 18-35సంవత్సరాల లోపు వయస్సు వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటితోపాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూస్కిల్స్ నేర్పిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్: 9948147645, 7382728645 నెంబర్లను సంప్రదించాలని పెర్కొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టిసారించాలి



*తొర్రూరు రూరల్,మార్చి03,ప్రభాతవార్త*

మండలంలోని కొమ్మనపెల్లితండా పాఠశాలలో హెచ్ యాకయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వనాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులకు వచ్చే సంఘటిత వ్యాదులతో సీజనల్‌వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉదయమే 5గంటలకు లేచి ఒకగ్లాసు వేడినీరు త్రాగాలని, అనంతరం చదువును కొనసాగించాలని అన్నారు. ప్రతిరోజు పరిశుభ్రంగా స్నానం చేసి ఉతికిన దుస్తులు వేసుకోవాలని, భోజనానికి ముందు చేతులు కడుక్కోవాలని సూచించారు. శ్రద్ధగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎవో కృష్ణ, ఎఎన్‌ఎంఎ శారధ, ఆశావర్కర్లు నీల, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలని బిఆర్‌ఎస్ ధర్నా

**-బిజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే కట్టెల పోయ్యిలే గతి**

*మంగపేట మార్చి03, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ ధరలు అడ్డగోలుగా పెంచడంతో సామాన్యులపై భారం పడుతుందని కేంద్రం లో బిజేపీ అధికారంలో ఉంటే సామాన్యులు కూలీలుగా మారక తప్పదని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గంపోనిగూడెం ప్రధాన రహదారిపై బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆంధోళనకు దిగారు. సుమారు గంటకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బిఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు, జెడ్పీచైర్మెన్ కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు మంగపేట మండలంలోని గంపోనిగూడెం ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ఏటూర్‌నాగారం ఆత్మ చైర్మెన్ దుర్గం రమణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 8సంవత్సరాల్లో సామాన్యుల ఆర్ధిక పరిస్థితి ఆంధోళన కరంగా మారిందని, రెండవ సారి అధికారం చేపట్టిన తర్వాత వారు పెంచే పన్నులకు అద్దూ అదుపూ లేకుండా పోయిందని ధరలు, పన్నులు పెంచుతూ లక్షల కోట్లు పోగు చేసుకుంటున్నారని నిత్యవసర వస్తువుల ధరలు, వంట గ్యాస్, వాణిజ్య గ్యాస్ సిలెండర్ ధరలను 3రెట్లు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని వారు విమర్శించారు. బిజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే గత 50సంవత్సరాల పరిస్థితులు పునరావృతం అవుతాయని మళ్ళీ కట్టెల పొయ్యిల మీదనే వంట చేసుకునే పరిస్థితులు ఎంతో దూరంలో లేవని వారు విమర్శించారు. గృహ వినియోగ సిలెండర్ ధర రూపాయలు 50పెంచడంతో వాణిజ్య సిలెండర్ ధర మరో 350పెంచి అటు వంట ఇంట్లో ఇటు చిరు వ్యాపారుల్లో కేంద్ర ప్రభుత్వం మంట పెట్టిందని మోధీ సర్కార్ రాక ముందు కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో కేవలం గ్యాస్ సిలెండర్ ధర రూపాయలు 400లు ఉండేదని ఈ 8సంవత్సరాల్లో 3రెట్లు పెరిగి 12వందలకు చేరువ అయ్యిందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ఆంధోళనలను తీవ్రతరం చేస్తామని బిఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజూయాదవ్, రైతుబంధు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మల్లూరు దేవస్థానం చైర్మెన్ నూతలకంటి ముకుంధం, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు తోలం నర్సింహారావు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మోదుగు బాబు, మండల ఆర్గనైజింగ్ సెక్రేటరీ చల్లగురుగుల తిరుపతి, డైరెక్టర్‌లు గాదె శ్రీనివాసా చారి, మండల నాయకులు కొమరగిరి కోదండం, మండవ రామక్రిష్ణ. చిట్టిమల్ల సమ్మయ్య, కుంటా ఏడుకొండలు, ఆయూబ్, బచ్చలకూర ప్రసాద్, రాజమళ్ళ సుకుమార్, కటికనేని సత్యనారాయణ, కోడెం సత్యనారాయణ, నిమ్మగడ్డ ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు నూనె లింగయ్య, తుక్కాని శ్రీను, ఎగ్గడి అర్జున్, రూప భద్రయ్య, సోయం ఈశ్వర్, మహిళా నాయకులు కాటూరి సుగుణ, స్వరూప, గుండేటి రమాదేవి, అనురాధా, సరస్వతి, పద్మ, సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు

## తెలంగాణ యాదవ మహాసభ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*తొర్రూరు రూరల్, మార్చి 03, ప్రభాతవార్త*



తెలంగాణ యదవ మహాసభ తొర్రూరు మండల అధ్యక్షుడు, కార్యదర్శులుగా బొల్లం కొమురెల్లియాదవ్, సంద వీరేశ్‌యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ యాదవమహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ మాట్లాడుతూ.. యాదవుల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం యాదవులపై ఉందన్నారు. ఐక్యమత్యంతో జాతిని కాపాడాలని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో ముందుండాలని పెర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబురావు, శ్రీకాంత్, కత్తులసాగర్, మేకల కుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లిలో సైన్స్ దినోత్సవం

*కేసముద్రం (ఇనుగుర్తి), మార్చి 3, ప్రభాతవార్త*



ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్ ్స క్విజ్, వ్యాసరచన, వక ృత్వ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి హెచ్‌ఎం సయ్యద్ రుక్మోద్దిన్, సర్పంచ్ నీలం యాకయ్యల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడి జీవితంతో సైన్స్‌కు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మల్లయ్య, ఇ.నరేందర్, టి.కళ్యాణ్, డి.నగేష్, ఇ.మధుకర్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా ధర్నా

*ఏటూర్‌నాగారం, మార్చి 03,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలక నిరసనగా మండల బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై కట్టెల పొయ్యి పెట్టి గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్య్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మంగపేట మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలతో పాటు నిత్యవసర సరుకులు, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి పేదవాడి నడ్డి విరస్తుందని ద్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలను అలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ద్వజమెత్తారు. రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపిటిసిలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఈసం స్వరూప, రాంనర్సయ్య, వైస్ ఎంపిపి సంజీవరెడ్డి,అజ్మత్‌ఖాన్, గండేపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పెట్టుబడిదారుల కోసమే మోదీ ప్రభుత్వం

*దంతాలపల్లి, మార్చి 03, ప్రభాతవార్త*



దేశంలోని సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదాని,అంబానీలకు దొచిపెడుతుందని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న గ్యాస్ ధరల కన్నా బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడిన నాటి నుండి పెంచుకుంటూ పోతుందని దీంతో సామాన్యప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ సంపెట రాము, రైతుసమితి మండల అద్యక్షుడు ఒలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్‌లు అల్లం కృష్ణ,పెండ్యాల నరేష్,ఎంపిటిసిలు వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*తొర్రూరు రూరల్,మార్చి03,ప్రభాతవార్త*



మండలంలోని వెలికట్టె ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోని విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా వ్యవహరించి తొటి విద్యార్థులకు పాఠాలు బోదించారు. ఎంఈవోగా బి.అంజలి, డిఈవోగా సాయికుమార్, ప్రధానోపాద్యాయులుగా మధురిక, మరికొందరు విద్యార్థులు ఆయా సబ్జెక్టలలో టీచర్‌లుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పోసాని పుష్పలీల, ఉపసర్పంచ్ యాకన్న, ఉపాద్యాయులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషిచే యాలని, పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని చెప్పారు. ఈ కార్య క్రమంలో హెచ్ ఎం శ్రీనుబాబు,వార్డు సభ్యుడు దేవేందర్‌రాజు, ఉపాద్యా యులు పాల్గొన్నారు.

## మార్చి 5న రచయితల సమావేశం

*తొర్రూరు రూరల్, మార్చి 03, ప్రభాతవార్త*

మార్చి 5న తెలంగాణ సామాజిక రచయితల రాష్ట్రకమిటీ సమావేశం కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఫిలింభవన్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర సహ అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేషం, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామోదర్, జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు తెలిపారు. అనంతరం ఇమ్మడి రాంబాబు మాట్లాడుతూ.. ప్రపంచానికి దిక్సూచి రచయితలేఅని సమాజ వికాసానికి రచయితలు చేస్తున్న కృషి యెనలేనిది అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా కవులు, రచయితలు, వ్యాసకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# గ్యాస్ ధరలపై బిఆర్ఎస్ ఫైర్..!



గూడూరు/గంగారం, మార్చి 3, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల నడ్డివిరిచే విధంగా వంటగ్యాస్ ధరలను పెంచుతూ పోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఆక్షేపించింది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు ఇచ్చిన పిలుపులో భాగంగా గూడూరు మండల కేంద్రంలో కూడా శుక్రవారం బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు బస్టాండ్ సెంటర్‌లో గ్యాస్ సిలండర్లతో ధర్నా నిర్వహించారు. బిజెపి ప్రభుత్వానికి, మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ సంపత్‌రావు, కార్యదర్శి సురేందర్, వెంకన్న, సమ్మక్క, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, సర్పంచ్ సుధాకర్‌రావు, నవీన్, భద్రు, కిషన్, కుమారస్వామి, రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో....

వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని గంగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు శు క్రవారం ధర్నా నిర్వహించారు. ఖాళీ సిలెండర్లు ప్రదర్శించి, కట్టెలపొయ్యిపై వంట చేసి తమ నిరసన వ్యక్తం చేసారు. కేంద్రం చర్యల వల్ల పేద మధ్యతరగతి కుటుంబాల జీవనం పెను భారంగా మారుతున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, సర్పంచ్ గొగ్గెల సుగుణలక్ష్మయ్య, ఇస్లావత్ బాలాజీ, ఈసం కాంతారావు, ఈసం రమ, సారయ్య, జెజ్జరి నర్సింహారావు పాల్గొన్నారు.




# ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి

### బిఆర్ఎస్ యువనాయకుడి ప్రోత్సాహం

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త

పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ముందుకొచ్చిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు కొన్ని రోజులుగా తనదైన శైలిలో కార్యక్రమాలు చేపడుతున్నాడు. తొలుత ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు తన వంతుగా అల్పాహారాన్ని అందించేందుకు సాయపడగా ఇప్పుడు పరీక్ష ప్యాడ్స్‌తో పాటు ఇతర పరీక్ష సామాగ్రి అందజేసి తన సాయగుణాన్ని చాటుకున్నాడు. ఈ విద్యాసంవత్సరం ఎస్ఎస్‌సి విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన



పిలుపుకు స్పందించిన గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన మందుల ప్రవీణ్ అనే యువకుడు ఎస్ఎస్‌సి విద్యార్థులకు తనవంతు సాయపడేందుకు ముందుకొచ్చాడు. తొలుత స్థానిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఆర్థికసాయం చేసాడు. తాజాగా మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా గిరిజన బాలికల గురుకులంకు చెందిన విద్యార్థినులకు కూడా ప్రోత్సాహకాలు అందించాడు. ఆ గురుకులంలో శుక్రవారం బాలికలకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలుసుకున్న ప్రవీణ్ 108 మంది విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు, షార్పనర్లు, ఎరైజర్స్ సమకూర్చారు. వీటిని తహసిల్దార్ అశోక్‌కుమార్, గురుకులం ఎస్ఓ వసంతల సమక్షంలో బాలికలకు అందజేసారు. ఎస్ఎస్‌సి విద్యార్థులను ప్రోత్సహించే దిశగా తన వంతు కృషి చేస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

## గ్యాస్ ధరల పెంపుపై కాంగ్రెస్ ఆందోళన

కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త



వంట గ్యాస్ ధర పెరుగుదలను నిరసిస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రంలో ఆందోళన చేపట్టారు. ఖాళీ సిలండర్లను ప్రదర్శించి, కట్టెలపొయ్యిపై వంట చేసి తమ నిరసన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను అమాంతంగా పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ400లుగా ఉన్న గ్యాస్ సిలండర్ ధరను కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా ఇప్పటి వరకు రూ.1200లకు పెంచిందని విమర్శించారు. బిజెపి చర్యల వల్ల నేడు పేద ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపికి అన్ని అంశాలలో సహకరించి నేడు గ్యాస్ ధరలు పెంచారంటూ రోడ్లెక్కి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రూ.500లకే వంట గ్యాస్ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు దస్రునాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, తోట వెంకన్న, కొంత స్వరూప, చెన్నూరు విజయలక్ష్మి, భూక్య విజయ, అంబటి లక్ష్మి, బాలు, రమ, అయూబ్‌ఖాన్, చిన్న వెంకన్న, అల్లం గణేష్, గండి శ్రీనివాస్, సామ సుధాకర్, మాసాడి శ్రీనివాస్, గుండు గోపాల , తాజుద్దీన్, చిట్ల సంపత్, విక్కి పాల్గొన్నారు.

## మార్కెట్ కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలి

కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త




వ్యవసాయం మార్కెట్ లో పని చేసే హమాలీ కూలీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు శివరాపు శ్రీధర్ డిమాండ్ చేసారు. స్థానిక మార్కెట్ హమాలీ, కూలీ, కార్మికులకు ఈ సంవత్సరం ఇవ్వవలసిన బట్టలతో పాటు లైసెన్సులు జారీ చేయాలని, ప్రమాద బీమా ఇన్సురెన్సు చెల్లించాలని అన్నారు. ఈ డిమాండ్లను వెంటనే అమలు చేయాలంటూ శుక్రవారం మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యదర్శి కోలా అమరలింగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మార్కెట్‌ను నమ్ముకొని అనేక మంది కార్మికులు పని చేస్తుండగా వారికి సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇది సరిపోదన్నట్లుగా సీజన్ పేరుతో బయటి ప్రాంతాలకు చెందిన కార్మికులతో పనిచేయంచుకోవడం వల్ల ఇక్కడి కార్మికులు పనులు దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంత వ్యాపారులు కూడా కార్మికులను తమ ఇష్టానుసారంగా వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని స్థానిక కార్మికులకు పని దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టమేకల రాజు, బిట్టగడుపుల వెంకన్న, జిలకర బాబు, బండారి వెంకన్న, మాస వెంకన్న, బండిరాజు, దబ్బెట నర్సయ్య, సకినాల ఐలయ్య, బాలు, పయ్యావుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## మన ఊరు మనబడి అభివృద్ధి పనుల పరిశీలన



చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని హైస్కూల్‌లో చెన్నారావుపేట, ఖాదర్‌పేట, గొల్లపల్లి, జల్లి ప్రాథమిక హైస్కూల్ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి డా.బాలకృష్ణ సందర్శించారు. ఈ సందర్శనలో ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌లకు వర్క్ చేపిస్తున్న కాంట్రాక్టర్‌లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వర్క్ జరిగిన పాఠశాలలకు త్వరలోనే డబ్బులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పనులు జరుగుతున్న ఫోటోలను ఆన్లైన్‌లో త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఉంగ్రాతి సృజన్‌తేజ, ప్రధానోపాధ్యాయులు సరళ, రజిని, కట్టస్వామి, ఇంద్రయ్య, ఈర్య, ఉపాధ్యాయులు రవి, ఉమాశంకర్, వెంకటేశ్వర్లు, సుధాకర్, సీఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి



చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యాకుబ్‌పాషా ఇటీవలే ఆకస్మాత్తుగా మృతి చెందిన విషయం బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి 50 కేజీల బియ్యం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పంపిణి చేశారు. అనంతరం వారి కుటంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, గ్రామ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, ఫ్రెండ్స్ యూత్ మాదిగ, జేఏసీ మండల యూత్ అధ్యక్షులు మందిల సాగర్, మాదిగ జేఏసీ గ్రామ అధ్యక్షులు పైసా సారంగంమాదిగా, జేఏసీ మండల ఉపాధ్యక్షుడు పందిర్ల రాజేందర్, పనుసూరి స్వామేల్, ఈసంపెల్లి ఐలయ్య, యూత్ నాయకులు ఆకులపల్లి సుదర్శన్, మట్టేవాడ ఇస్మాయిల్, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి మాంసం పట్టివేత

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త

ఓ ద్విచక్రవాహనంపై బస్తసంచిలో తరలిస్తున్న అడవి మాంసాన్ని అటవీ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిసింది. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. మండలంలోని భూపతిపేట ఫారెస్టు చెక్‌పోస్టు ప్రాంతంలో ఓ ద్విచక్రవాహనంపై బస్త సంచితో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళ్లడాన్ని గుర్తించిన అటవీ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నట్లు తెలిసింది. అందులో అడవి మాంసం ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని వెంటనే గూడూరు అటవీ కార్యాలయానికి తరలించారు. ఈ వ్యక్తులది కొత్తగూడ మండలం కోనాపురం గ్రామంగా అటవీ సిబ్బంది గుర్తించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యోగ శిక్షణా తరగతుల ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామచంద్ర మిషన్, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో నేటి నుండి నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతుల ప్రాంగణాన్ని పరిశీలించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, కాకతీయ యూనివర్సిటీ, ఉప కులపతి ప్రొఫేసర్ తాటికొండ రమేష్,ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ బన్న అయిలయ్య హనుమకొండకు విచ్చేసిన శ్రీరామ చంద్ర మిషన్ దాజిని ఘనంగా ఆహ్వానించి, సత్కరించారు.





## కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్



**లింగాలఘణపురం, మార్చి3 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని, ఇంకా గ్రామాల్లో పరీక్షలు చేసుకోవాల్సిన వారి వివరాలను వైద్యసిబ్బంది గుర్తించి పరీక్షలు నిర్వహించుకునేందుకు వారికి అవగాహన కల్పించాలన్నారు. క్యాంపులకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, కుర్చీలు, టెంట్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అనంతరం కళ్ళెం టెక్స్‌టైల్స్ పార్కు పనులను పరిశీలించారు. రోడ్లు ఇతర అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహాసీల్దార్ సి.అంజయ్య, ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్, డా.సంధ్య, క్యాంపు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ లక్ష్యాన్ని సాదించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,మార్చి03,ప్రభాతవార్త:**
జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను అధిగమించాలని వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్‌ఫామ్ లక్ష్యాన్ని తప్పనిసరిగా సాదించాలని, అలాగే భవిష్యత్తులో ఆయిల్‌ఫామ్‌సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్న రైతులు కోరిన విధంగా మొక్కలు సరఫరా చేసేందుకు వ్యవసాయ సంబందిత శాఖలు ప్రణాళికలు రూపొందించుకొని సిద్ధంగా ఉండాలన్నారు. ఆయిల్‌ఫెడ్ సంస్థ ఫ్యాక్టరీని నెలకొల్పలేందుకు తొర్రూరులోని గోపాలపురం వద్ద 80ఎకరాలు పరిశీలన చేయడం జరిగిందని ప్రభుత్వ అనుమతులు పొందాల్సి ఉందన్నారు. యూరియా సరఫరా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ వివరిస్తూ జిల్లాలో 4250 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగుకు లక్ష్యాలను నిర్ధేశించుకున్నట్లు తెలిపారు. అందుకు గాను 4155.44ఎకరాలకు మంజూరు ఉత్తర్వులు పొందగా 3615ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు నాటింపచేసినట్లు వివరించారు. ఇంకను 546.70ఎకరాలలో ఆయిల్‌ఫామ్ చేయాల్సి ఉందని అట్టి లక్ష్యాన్ని మార్చి 15లోపు సాదిస్తామన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, వ్యవసాయ సహాయసంచాలకులు లక్ష్మినారాయణ, తిరుపతిరెడ్డి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



**-డంపింగ్‌యార్డు,మోడల్‌మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్:**
మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు సిగ్నల్ కాలనీలో నిర్మించిన బస్తిదవాఖాన పనులు, అదేకాలనిలో ఉన్న డంపింగ్‌యార్డును, పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మోడల్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌లతో కలసి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, 26వ వార్డు కౌన్సిలర్ స్వాతిశంకర్ తదితరులు ఉన్నారు.

## పదవ, ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి



**భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త**
జిల్లాలో పదవ, ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రశాంతంగా నిర్వహించుటకు తగు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో సంబందిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్ 1 వరకు ఇంటర్, ఏప్రిల్ 3 నుండి 13 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తామని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటర్‌లో 4020 మంది విద్యార్థులకు గాను మొదటి సంవత్సరంలో 2130, రెండవ సంవత్సరంలో 1890 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతారని, అదే విధంగా పదవ తరగతి పరీక్షలకు 1830 బాలురు, 1821 మంది బాలికలు మొత్తం 3651 మంది పరీక్షలు రాయటం జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదూపాయాలు కల్పించాలని, త్రాగునీరు తదితర వైద్య సదూపాయం కల్పించాలని సూచించారు. ప్రశ్నా పత్రాలకు పోలీస్ బందోబస్తు కల్పించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒత్తిడికి లోను కాకుండా ధైర్యం చెప్పాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ పరీక్షల తీరుపై నిఘా ఉంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్‌లు మూసివేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఎస్పీ సురేందర్‌రెడ్డి, ఆర్‌డిఓ శ్రీనివాస్, డీఈఓ రామ్‌కుమార్, నోడల్ ఆఫీసర్ దేవరాజు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం పాల్గొన్నారు.

## కంటి సమస్యల పరిష్కారానికి కంటి వెలుగు శిభిరాలు



**భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త**
జిల్లాలోని ప్రజల కంటి చూపు సమస్యలు పరిష్కరించుటకు కంటి వెలుగు శిభిరాలను వినియోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని జంగేడు రోడ్డులోని పాత గ్రామ పంచాయతి భవనం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు శిభిరంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభం అయినందున తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్ర పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

### కలెక్టర్ సీతా పట్నాయక్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
కాళోజి కళాక్షేత్రం నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలనీ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యతో కలిసి హయగ్రీవాచారి గ్రౌండ్‌లో కాళోజి కళాక్షేత్రం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.55 కోట్లతో నిర్మిస్తున్న కళాక్షేత్రాన్ని పూర్తి చేయాలన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు చారిత్రక కట్టడాల పునరుద్దరణకు పాటుపడుతున్నట్లు తెలిపారు. సంస్కృతీ, సంప్రదాయాలు, కళ్యానైపుణ్యాలను పరిక్షించేందుకు ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. యువ కళాకారులను ప్రోత్సహించేందుకు కాళోజి కళాక్షేత్రం ఎంతగానో దోహపడు తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ బీమ్‌రావు, డీఈ రఘునాథ్, సంబందిత, ఏఈలు, డీఈలు, కాంట్రాక్ట్ ప్రతినిధి బృంధ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండి రమ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలపై సిపిఐ ధర్నా

**భీమదేవరపల్లి ప్రభావార్త మార్చి 03:**
కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని సెంటర్లో సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి అదరి శ్రీనివాస్ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అడ్డగోలుగా నిత్య అవసర ధరలతో పాటు గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సామాన్య ప్రజల నడ్డి విరచడమేనని అన్నారు. మోడీ పాలనలో సామాన్య వంట గదుల్లో మంటలు రేగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ తనంగా దాడి చేస్తుందని అన్నారు. ద్రవ్యోల్బనంను కట్టడి చేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర ప్రభుత్వం అసమర్ధ పాలనపై బిఆర్ఎస్ ఎప్పుడూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మంచాల రమ, సిపిఐ నాయకులు మంచాల తిరుపతి, అదరి రమేశ్, మార్పు కృష్ణారెడ్డి, తావుల తిరుపతి, రవి, ఉమా, మమత తదితరులు పాల్గొన్నారు.

